
ఈనాడు
జనగామ
మంగళవారం 29 ఆగస్టు 2017 16 పేజీలు

పర్యావరణహితం..

హరితహార యుతం

● జిల్లా సచివాలయం ప్రణాళిక సిద్ధం
● నాలుగు అంతస్తుల్లో నిర్మాణం



కలెక్టరేట్ ప్రధాన సముదాయం ఇలా.. (ఊహాచిత్రం)

జనగామ, న్యూస్‌టుడే: జిల్లా సమీకృత కార్యాలయ సముదాయం(ఇంటిగ్రేటెడ్ ఆఫీసెస్ కాంప్లెక్సు) ప్రణాళికను ఖరారు చేశారు. నిర్మాణ బాధ్యతలను రహదారులు, భవనాల శాఖకు అప్పగించారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన సమావేశంలో ఆర్‌అండ్‌బీ ఈఈ నాగేందర్ వివరాలను కలెక్టర్ శ్రీదేవసేన, జేసీ వనజాదేవి, డీఆర్వో మాలతికి చెప్పారు. జిల్లా సచివాలయం కోసం స్థానిక శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ భూమి 25 ఎకరాలను కోర్టు అనుమతితో సేకరించారు. మరో ఐదెకరాల సేకరణ ప్రక్రియ జరుగుతోంది. బహిరంగ విపణిలో గజం **మిగతా 2లో...**

సాంకేతిక విశేషాలు

సేకరించనున్న భూమికి ఉత్తరంగా జనగామ-సూర్యాపేట ప్రధాన రహదారి ఉంది. భవనం ముఖభాగం తూర్పున ఉండేలా నిర్మించబోతున్నారు.

- 24.6 ఎకరాల భూమిలో, 1,19,170 చదరపు గజాల స్థలంలో సముదాయం నిర్మాణం జరుగుతుంది.
- **భవనాల విస్తీర్ణం:** 17700 చదరపుగజాల స్థలంలో ప్లింత్‌ఏరియా 159308 చదరపు అడుగులు ఉంటుంది
- కలెక్టరేట్ ప్లింత్‌ఏరియా- 5993 చ.గ
- లాండ్‌స్కేప్ ఏరియా- 57392 చ.గ
- పార్కింగ్- 9,123 చ.గ

కలెక్టర్‌నివాసం: 6737 చ.గ

సంయుక్త కలెక్టర్ నివాసం: 4480 చ.గ

డీఆర్వో నివాసం: 3884 చ.గ



తెలుగు ఆకాశమంత వెలుగు

వివరాలు 11లో...



అమ్మా.. కనికరించండి!

ఇందిరమ్మ మూడో విడత కింద తమకు ఇళ్ల పట్టాలను ఇచ్చిన అధికారులు స్థలాలను ఇంతవరకు కేటాయించలేదని జనగామకు చెందిన పలువురు మహిళలు కలెక్టర్‌కు విన్నవించారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో శ్రీదేవసేనను కలిశారు.

వివరాలు 7లో...

వరంగల్ వ్యవసాయం, జనగామ, న్యూస్‌టుడే

ఎక్కడివక్కడే

- ఆగిన చెరువుల పునరుద్ధరణ పనులు
- నిధులున్నా నిర్లక్ష్యం..
- మూడేళ్లుగా ఇదే తీరు
- నిబంధనలు పాటించని గుత్తేదారులు
- పట్టించుకోని అధికారులు

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ పనులు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముందుకు కదలడం లేదు. కొందరు గుత్తేదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. తమకు అనుకూలంగా ఉన్న సమయంలోనే చేస్తున్నారు. లేకుంటే మధ్యలో వదిలేసి వెళ్తున్నారు. అడిగేవారు లేకపోవడంతో వారు ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్లుగా సాగుతోంది... సకాలంలో పూర్తి చేయలేకపోతే బిల్లుల చెల్లింపులో కోత విధిస్తామని, భవిష్యత్తులో అవకాశం కల్పించమని సర్కారు.. ఒప్పందమప్పుడు స్పష్టంగా పేర్కొంది. అయినా ఆ నిబంధనలు ఎక్కడా **మిగతా 2లో...**

మహబూబాబాద్ జిల్లా



జయశంకర్ భూపాలపల్లి



వరంగల్ రూరల్



జనగామ





వరంగల్ అర్బన్

	మహబూబాబాద్ మొదటి దశలో..	మహబూబాబాద్ రెండో దశలో..	మహబూబాబాద్ మూడో దశలో..	జయశంకర్ భూపాలపల్లి మొదటి దశలో..	జయశంకర్ భూపాలపల్లి రెండో దశలో..	జయశంకర్ భూపాలపల్లి మూడో దశలో..	వరంగల్ రూరల్ మొదటి దశలో..	వరంగల్ రూరల్ రెండో దశలో..	వరంగల్ రూరల్ మూడో దశలో..	జనగామ మొదటి దశలో..	జనగామ రెండో దశలో..	జనగామ మూడో దశలో..	వరంగల్ అర్బన్ మొదటి దశలో..	వరంగల్ అర్బన్ రెండో దశలో..	వరంగల్ అర్బన్ మూడో దశలో..
ఎంపిక చేసిన చెరువులు	335	188	389	407	191	435	222	162	198	169	147	165	125	70	140
మంజూరైన నిధులు (రూ. కోట్లలో)	53.55	46.94	100.88	135.09	47.01	149.08	95.85	48.07	86.13	61.51	36.56	60.15	62.94	22.81	65.07
పూర్తయినవి	335	0	331	403	0	226	220	0	98	165	0	36	118	0	65
మిగిలినవి	0	188	58	4	191	209	2	162	100	4	147	129	7	70	75

నిధులొచ్చాయ్!

ఈనాడు, వరంగల్

ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు సీడీపీ (నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమం) కింద 2017-18కి గాను రెండో దఫా నిధులను ప్రభుత్వం సోమవారం విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా ఒక్కొక్కరికి రూ. 75 లక్షలు అందనున్నాయి. ఏడాదికి రూ. 3 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటికి సగం వచ్చాయి. తమ నియోజకవర్గాల్లో ప్రజల అవసరాల దృష్ట్యా వివిధ పనులకు ప్రతిపాదనలు పంపితే కలెక్టర్ల నుంచి ఆమోదం లభిస్తుంది. పనులు పూర్తయ్యాక వాటికి బిల్లులు చెల్లిస్తారు.

అభివృద్ధికి ఊతం: పాఠశాల భవనాల నిర్మాణం, నాలాలు, **మిగతా 2లో...**

విభాగాలను సందర్శిస్తూ..

అభివృద్ధిని తెలుసుకుంటూ...

కేయూలో మొదటి రోజు సాగిన న్యాక్ బృందం పర్యటన

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే: కాకతీయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పరిశోధన ప్రగతిని, అభివృద్ధిని, విద్యా ప్రమాణాలను, మౌలిక సౌకర్యాలను అంచనా వేసి గ్రేడ్‌ను కేటాయించడం కోసం నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్(న్యాక్) నియమించిన ఏడుగురు సభ్యుల బృందం సోమవారం పర్యటించింది. దీనికి మధ్యప్రదేశ్‌లోని మహాత్మాగాంధీ చిత్రకూట్ గ్రామోదయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గౌతమ్ నేతృత్వం **మిగతా 2లో...**


మైక్రోబయాలజీ విభాగంలో పరిశోధనల ప్రగతిని తిలకిస్తున్న సభ్యులు

విభాగాలను సందర్శిస్తూ..

అభివృద్ధిని తెలుసుకుంటూ...

(మొదటిపేజీ తరువాయి)

వహిస్తున్నారు. కేయూ పరిపాలనా భవనం ముందు ఉపకులపతి ఆచార్య ఆర్.సాయన్న, రిజిస్ట్రార్ ఆచార్య కె.పురుషోత్తం, అధికారులు స్వాగతం చెప్పారు. అనంతరం 2010 నుంచి బోధన, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో సాధిస్తున్న ప్రగతిని వేదికను వీసీ వివరించారు. తర్వాత బృందం లోని సభ్యులు 18 విభాగాలను, 14 ఇతర కార్యాలయాలను సందర్శించారు. తలెత్తిన సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. పాయింట్లను నోట్ చేసుకున్నారు. సాయంత్రం క్యాంపస్‌లోని పీజీ విద్యార్థులు, పరిశోధకులు, పూర్వ విద్యార్థులతో, బోధనేతర ఉద్యోగసంఘాల నేతలతో సమావేశమ య్యారు. మంగళవారం మరికొన్ని విభాగాలను పరిశీలిస్తారు. బుధవారం నివేదికలను రూపొందిస్తారు. మధ్యాహ్న భోజనం అయ్యాక ఉపకులపతితో సమావేశమమై నివేదికలపై చర్చిస్తారు. సమాచారాన్ని క్రోడీకరించి న్యాక్ డైరెక్టర్ కార్యాలయానికి నివేదికలను అందజేస్తారు. వీటి ఆధారంగా న్యాక్ గ్రేడ్‌ను కేటాయిస్తుంది.

నిధులొచ్చాయ్!

(మొదటిపేజీ తరువాయి)

బోరు బావులు, సీసీ రోడ్లు, వీధి దీపాల ఏర్పాటు నుంచి మొదలుపెడితే అవసరమైన ఎన్నో పనులకు ఈ నిధులను వినియోగించుకునే వెసులుబాటు ప్రజా ప్రతినిధులకు ఉంది. కానీ కొందరు ఖర్చు చేయడంలో కొంత అలసత్వం చూపిస్తున్నారు. 2016-17లో చాలా నియోజకవర్గాల్లో సగం పనులు కూడా పూర్తి కాలేదు. కొన్ని చోట్ల పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది. 2014-15, 2015-16 సంవత్సరాల్లో విడుదలైన నిధుల్లో భాగంగా చేపట్టిన పనుల్లో ఇప్పటికీ కొన్ని పూర్తి కాకపోవడం గమనార్హం. పాతవి ఎప్పటికప్పుడు పూర్తి చేస్తేనే కొత్త నిధులను సద్వినియోగం చేసుకొనే వీలుంది.

పర్యావరణహితం..

హరితహారయుతం

(మొదటిపేజీ తరువాయి)

రూ.10 వేలు పలుకుతున్న ఈ ప్రాంతంలో దేవుడి, మాన్యం భూమి ఎకరాకు రూ.28 లక్షల ధరను నిర్ణయించారు. ప్రస్తుతం రూ.7.5 కోట్ల నిధులు ఇందు కోసం మంజూరయ్యాయి.

జిల్లా స్థాయి అధికారుల నివాసాలు నాలుగు: 1278 చదరపు గజాలు, 0.26ఎకరాలు.

ఐదువేల మంది కూర్చునే ఆడిటోరియం: వివిధ సమావేశాలు, సభలు, కార్యక్రమాల నిర్వహణకు వినియోగపడేలా పెద్ద ఆడిటోరియం నిర్మించనున్నారు. ఇది మొత్తం స్థలంలో ఆగ్నేయంలో ఉండబోతోంది. ఆడిటోరియం పక్కన(ఈశాన్యం) లాన్, కలెక్టరేట్ పక్కన ఉత్తరం వైపు పెద్ద ఎత్తున లాండ్ స్కేప్ గార్డెన్‌ను తీర్చిదిద్దబోతున్నారు. మొత్తం స్థలంలో సుమారు 50 శాతం పచ్చదనం, ఉద్యానవనం, పచ్చదనం, లాండ్‌స్కేప్‌ల కోసం కేటాయించడం విశేషం. కలెక్టరేట్ భవనం కింద అంతస్తులో కలెక్టర్,జేసీ ఇతర అధికారుల విభాగాలు ఉంటాయి. మొదటి అంతస్తులో ఇతర కార్యాలయాలను ఏర్పాటు చేస్తారు. స్థలానికి పడమరవైపు గార్లకుంట ఉంది. పట్టణంలోని మురుగునీరు ఇందులోకి చేరుతోంది. ఇక్కడి నుంచి గతంలో ఉన్న కుంట నీటి ప్రవాహ కాలువ..స్థలానికి దక్షిణంలో ఉంది..వీటన్నింటిని పరిగణలోకి తీసుకుని, మట్టిపరీక్షలు నిర్వహించి, నిర్మాణంలో జాగ్రత్తలు తీసుకుంటారని అధికారులు చెప్పారు.

ఎక్కడివక్కడే

(మొదటిపేజీ తరువాయి)

అమలు కావట్లేదు. అధికారులు చూసీచూడనట్లుగా వెళ్తున్నారు. ఫలితంగా మొదటి దశలో చేపట్టిన పనులూ ఇంకా సాగు.తున్నాయి..

తక్కువకు కోట్ చేసి..

మొదటి, రెండో దశలో చాలా మంది గుత్తేదారులు 30 నుంచి 40 శాతం వరకు తక్కువకు కోట్ చేసి పనులు దక్కించుకున్నారు. తీరా రంగంలోకి దిగాక తమకు గిట్టుబాటు కావడం లేదని గ్రహించి వదిలేశారు. ఇలాంటి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రాజకీయ, ప్రజాప్రతినిధుల అండదండలు ఉండటంతో అధికారులు ఏమీ చేయలేకపోతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీష్‌రావు జోక్యం చేసుకొని పనులు చేయని గుత్తేదారులకు బిల్లులో కోత విధించడంతోపాటు, బ్లాక్ లిస్టులో పెట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇంత చేసినా 2015లోని మొదటి విడత పనులు ఇప్పటికీ కాలేదు. ఇంకా 15 చోట్ల మిగిలి పోయాయి. రెండో దశలో ఎంపికైన వాటిలో ఇప్పటి వరకు ఒక్కటీ పూర్తి కాలేదు. మూడో విడతవి కొంత వరకు ఆశాజనకంగా ఉన్నాయి.

వర్షాలతో పనులు ఆలస్యం

-నీటిపారుదలశాఖ ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి.

మొదటి దశవి దాదాపు పూర్తి కావొచ్చాయి. ఇవి త్వరలోనే చేస్తాం. రెండో దశ మొదలుపెట్టినప్పుడు భారీ వర్షాలు కురిశాయి. చెరువులన్నీ నిండాయి. పనులు చేయడం సాధ్యం కాలేదు. మూడో విడతవి అనుకున్న ప్రకారమే జరుగుతున్నాయి. వానలు పడిన ప్రాంతాల్లో ఆలస్యమతున్నాయి. ఈ సారి అన్నీ ముగిస్తాం. గుత్తేదారులపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నాం. బిల్లుల చెల్లింపులో కోతలు విధిస్తున్నాం.

రోడ్ల మీద చెత్త వేస్తే జరిమానా

☛ పరిశుభ్రతపై నిర్లక్ష్యం తగదు

☛ మేయర్ నరేందర్



శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో సమావేశమైన మేయర్, కమిషనర్లు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: రోడ్ల మీద చెత్త వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించండి.. వరంగల్ నగరం పరిశుభ్రంగా ఉండాలి. పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటానని శానిటరీ ఇన్‌స్పెక్టర్లను మేయర్ నరేందర్ హెచ్చరించారు. సోమవారం రాత్రి గ్రేటర్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజా ఆరోగ్య విభాగం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని 58 డివిజన్ల వారీగా ఇంటింటా చెత్తసేకరణ, రవాణా, వాహనాల పనితీరు తదితర కీలకమైన సమస్యలపై సమీక్షించారు. కాజీపేట, హన్మకొండ, వరంగల్ త్రినగరాల్లో ప్రధాన రహదారుల్లో చెత్త పేరుకుపోతోంది. అన్నీ సమకూర్చిన తర్వాత కూడ ఈ పరిస్థితి ఎందుకు వస్తోందని మేయర్ ప్రశ్నించారు. వ్యాపార, వాణిజ్య కూడళ్లు, రహదారుల్లో చెత్తను వేస్తున్నవారిని గుర్తించండి. వారికి జరిమానాలు విధించాలని ఆదేశించారు. కొందరు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కాంట్రాక్టర్లు పద్ధతి మార్చుకోవాలని మేయర్ తీవ్రంగా హెచ్చరించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చొరవ చూపాలని, ఎప్పటికప్పుడు చెత్తను తరలించాలని, చెత్తను తరలించే వాహనాలకు మరమ్మతులు, ఇతర పనుల కోసం మెకానిక్‌లను నియమించాలని డీఈ లక్ష్మారెడ్డిని ఆదేశించారు. ఇంటింటా చెత్త సేకరణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కొత్తగా 6 సర్కిళ్ల వారీగా ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రతి ఇంటికి రెండేసి ప్లాస్టిక్ డబ్బాలు పంపిణీ చేయాలన్నారు. నాలాల్లో పూడికతీత పనులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. ట్రేడ్ లైసెన్సు ఫీజుల వసూళ్లపై నిర్లక్ష్యం వద్దని సూచించారు. సమావేశంలో ఆరోగ్యాధికారి డాక్టర్ రాజారెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్లు సురేందర్, సుధాకర్, డిజిటల్ ఇంజినీర్ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఓడీఎఫ్‌పై తీర్మానాలు..

బహిరంగ మల విసర్జన రహిత నగరం(ఓడీఎఫ్)పై గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఓడీఎఫ్‌పై తీర్మానాలు చేయించాలని మేయర్ ఆదేశించారు. నగరంలోని 58 డివిజన్లలోని పాఠశాలల్లో ఇలా తీర్మానాలు చేయించేందుకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేకంగా దృష్టి సారించాలని కమిషనర్ శ్రుతిఓజా ఆదేశించారు. మహా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ములుగు సబ్ కలెక్టర్ గౌతమ్



విద్యార్థులతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్

ములుగు రూరల్, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అప్పుడే కన్నవారికి, ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు ఉంటుందని ములుగు సబ్ కలెక్టర్, ఇన్‌ఛార్జి డీఈఓ గౌతమ్ అన్నారు. జిల్లాలోని తొమ్మిది మోడల్ పాఠశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల్లో 50 మందిని ఎంసెట్, నీట్ శిక్షణ తరగతుల కోసం ఎంపిక చేశారు. సోమవారం సాయంత్రం విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సబ్ కలెక్టర్ మండలంలోని బండారుపల్లి మోడల్ స్కూల్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చల్వాయి, మహాముత్తారం, మొగుళ్లపల్లి, జవహర్‌నగర్, ములుగు గణపురం, చిట్యాల, బండారుపల్లి, ఎడ్లపల్లి మోడల్ స్కూల్‌ల విద్యార్థులకు ఎంసెట్, నీట్‌లకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణలో భాగంగా అమ్మాయిలకు బండారుపల్లి మోడల్ స్కూల్‌లో, అబ్బాయిలకు బండారుపల్లి టీఎస్‌డబ్ల్యూఆర్ గురుకులంలో వసతి ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు శిక్షణ తరగతులను ఏర్పాటు చశామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం విద్యార్థులతో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు.

విచారణకు త్రిసభ్య కమిటీ నియామకం

☛ కేఎంసీ వసతిగృహంలో సంఘటనపై ఆగ్రహం

☛ బాలికల వసతిగృహం నుంచి పురుష సిబ్బంది తరలింపు

ఎంజీఎం ఆసుపత్రి, న్యూస్‌టుడే: కాకతీయ వైద్య కళాశాల మెస్ భవనంపై ఇటీవల ఇద్దరు తాత్కాలిక ఉద్యోగులు అసభ్యంగా ప్రవర్తించిన సంఘటనపై విచారణకు త్రిసభ్య కమిటీని నియమించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక తీసుకుంటున్నారు. ఈ సంఘటనతో కాకతీయ వైద్య కళాశాల ప్రతిష్ఠకు దెబ్బ పడింది. తాత్కాలిక ఉద్యోగుల కారణంగా ఇలా జరగడం కళాశాలలో చర్చనీయాంశంగా మారింది. వైద్య విద్యార్థినుల వసతిగృహంలో కొద్దిరోజుల క్రితం డైట్ కాంట్రాక్టర్ ఆనంద్‌రెడ్డి వద్ద పనిచేస్తున్న ఇద్దరు తాత్కాలిక ఉద్యోగులు పైఅంతస్తులో అసభ్యంగా ప్రవర్తించిన విషయంపై అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే అంశం స్టూడెంట్ కమిటీలో చర్చకు వచ్చింది. హాస్టల్ మొత్తం పెద్ద చర్చ జరిగి చివరికి ప్రిన్సిపల్ దృష్టికి వెళ్లింది. హాస్టల్ వార్డెన్ డాక్టర్ పద్మజ హాస్టల్‌లో పనిచేస్తున్న సిబ్బందిపై కన్నెర్ర చేశారు. స్టూడెంట్ కమిటీ ప్రతినిధులు ఇవాంజలి, పూజ, వార్డెన్ తదితరులు జరిగిన సంఘటనపై ఆరా తీశారు. ఒక వైపు ఎంసీఐ ప్రతినిధి తనిఖీలు చేస్తుండగా హాస్టల్‌లో గొడవతో కేఎంసీ అధికారులు తలలు పట్టుకున్నారు.

● హాస్టల్‌లో జరిగిన ఈ సంఘటనపై విచారణ చేయాలని ముగ్గురు వైద్యులతో కూడిన కమిటీని ప్రిన్సిపల్ డాక్టర్ వి.చంద్రశేఖర్ ఏర్పాటుచేశారు. వైస్ ప్రిన్సిపల్ సంధ్యారాణి, డాక్టర్ సుధారాణి, డాక్టర్ కాత్యాయనిలతో కూడిన కమిటీని విచారణకు నియమించారు. పూర్తి విచారణ జరిపి కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకోనున్నారు. సంఘటనపైనే కాకుండా హాస్టల్ భోజనంలో నాణ్యత లోపించిందని అందిన ఫిర్యాదుపై కూడ కమిటీ సభ్యులు విచారణ చేపట్టనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినుల అభిప్రాయాలను కమిటీ సభ్యులు సేకరించనున్నారు.

● సంఘటనకు బాధ్యులైనవారిని బాలికల వసతిగృహం నుంచి బాలుర వసతి గృహానికి బదిలీ చేశారు. బాలికల హాస్టల్‌లో పనిచేస్తున్న మొత్తం పురుష సిబ్బందిని బాలుర హాస్టల్‌తో పాటు ఇతరత్రా విభాగాలకు కేటాయించారు. అయితే బాధ్యులపై చర్యలు తీసుకోకుండా మొత్తం సిబ్బందిని నిందించడం, బదిలీ చేయడం విమర్శలకు దారితీసింది.

మార్కెట్ ధరలు


వరంగల్ మార్కెట్, న్యూస్‌టుడే: మార్కెట్‌లో గురువారం వివిధ సరకులకు లభించిన గరిష్ఠ, కనిష్ఠ ధరలు (క్వింటాల్‌కు) రూపాయల్లో ఇలా ఉన్నాయి. ధాన్యం విజయమసూరి: 2100-2100, ఆర్ఎన్ఆర్: 2300-2300, 1001: 1400-1300, మక్కలు: 1470-1470, జనుములు: 2512-2515, కొత్త కందులు: 4321-4050, పెసర్లు: 4969-2559, ఆముదాలు: 3525-3525, తెల్లనువ్వులు: 6125-6015, పత్తి: 5125-4800, పసుపు కాడి: 7025-6025, గోల: 6625-5625, మిర్చి తేజ: 5000-2000, వండర్ హాట్: 2000-1100, తాలు: 1100-500.

కేసముద్రం, న్యూస్‌టుడే: మార్కెట్‌లో సోమవారం వివిధ సరకులకు లభించిన గిరష్ఠ, కనిష్ఠ ధరలు(క్వింటాల్‌కు) రూపాయల్లో ఇలా ఉన్నాయి.. సాంబమసూరి(పా) 2415 - 1621, మొక్కజొన్నలు 1411, 1200, పెసర్లు 4265, 3107, కందులు 3900- 3501, పత్తి 5139- 3602, పసుపు(కా) 7211- 5600, పసుపు(గో) 7100- 5225.

మూడు ముళ్ల బంధంలో..
బాల్యం బందీ

☛ వయసు రాకుండానే వివాహాలు

☛ అవగాహనతోనే అడ్డుకట్ట



✪ ఈ నెలలో దుగ్గొండి మండలం రేఖంపల్లి గ్రామంలో కేజీబీవీలో చదువుతున్న ఓ విద్యార్థినికి వారింట్లో వివాహం చేస్తున్నట్లు చైల్డ్‌లైన్ వారికి సమాచారం అందింది. ఈమేరకు డీసీపీవో స్పందించి పోలీసులు, రెవెన్యూ అధికారులతో కలిసి ఆ గ్రామానికి వెళ్లి పెళ్లిని ఆపారు. తల్లిదండ్రులకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇచ్చి విద్యార్థినిని కేజీబీవీ పాఠశాలల్లో చేర్పించారు.

✪ గత నెలలో వరంగల్ గ్రామీణ జిల్లా నందనాయక్ తండాలో బాల్య వివాహం చేస్తున్నట్లు స్థానికులు సమాచారం ఇచ్చారు. సంబంధిత అధికారులు వెళ్లి పెళ్లిని నిలిపివేశారు. కుటుంబసభ్యులకు కౌన్సెలింగ్ చేశారు.

బాలసముద్రం, న్యూస్‌టుడే

మూడు ముళ్ల బంధానికి బాల్యం బందీ అవుతోంది. అభం శుభం తెలియని చిన్నారుల జీవితాలు సంసారమనే ఊబిలోకి వెళ్తున్నాయి. బాల్య వివాహాలపై నిషేధం ఉన్నప్పటికీ అక్కడక్కడ జరుగుతూనే ఉన్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏడాదికాలంలో సుమారు 90 వరకు బాల్య వివాహాల కేసులు నమోదైనట్లు ఇటీవల తరుణి స్వచ్ఛంద సంస్థ చేసిన సర్వేలో వెల్లడైంది. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా పిల్లల వివాహం జరిగే సమయంలో సంబంధిత అధికారులకు సమాచారమిస్తే వారికి విముక్తి కలిగే అవకాశముంది. బాల్యవివాహాలకు కారణాలు.. వాటిని అడ్డుకోవడానికి తీసుకోవల్సిన చర్యలు, ఎలాంటి చట్టాలు అందుబాటులో ఉన్నాయో తెలుపుతూ 'న్యూస్‌టుడే' కథనం.

ఉమ్మడి వరంగల్‌లోని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో, తండాల్లో గుట్టుచప్పుడు కాకుండా బాల్య వివాహాలు కొనసాగుతూనే ఉన్నాయి. కొంతమంది ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా బాలికలకు తొందరగా పెళ్లి చేస్తున్నారు. ఒకే కుటుంబంలో ఎక్కువ మంది ఆడ పిల్లలు ఉన్నప్పుడు తొందరగా భారాన్ని దించేసుకోవాలనే కోణంలో ఈ నిర్ణయం తీసుకుంటున్నారు. ఇంకొంతమంది మంచి సంబంధం వచ్చిందని ముందే చేస్తున్నారు. బాల్య వివాహాలు చేస్తున్న వారిలో ఎక్కువ శాతం మంది చదువుకోని వారుంటున్నారు. కుటుంబాల్లోని వృద్ధుల కోరిక మేరకు వారు చనిపోయేలోపు తమ వారసుల పెళ్లిల్లు చూడాలనే కోరికను తీర్చడానికి కొందరు, యుక్తవయస్సులో తమ పిల్లలు వక్రమార్గాల్లో వెళ్తారనే భయంతోనూ ముందస్తు జాగ్రత్తగా మరికొందరు బాల్య వివాహం చేస్తున్నారు.

నష్టాలు..

చిన్న వయసులోనే పెళ్లి చేసుకోవడంతో మానసిక పరిపక్వత వృద్ధి చెందక కుమిలిపోతుంటారు. శారీరకపరంగా ఇబ్బందులు ఎదురవుతుంటాయి. సరైన సమయం రాకముందే గర్భం దాల్చడంతో ఆ బాలికతోపాటు పుట్టే పిల్లలకు అనారోగ్య సమస్యలు వస్తాయి. చిన్నతనంలోనే కుటుంబ బాధ్యతలు పడి మనో వేధనకు గురవుతుంటారు. కొన్ని సార్లు క్షణికావేశానికి గురై ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. వారి 40 ఏళ్లలోనే 50 ఏళ్ల వారిలా కనిపిస్తారు.

వివాహం చేయమని తల్లిదండ్రులు, సంరక్షకుల చేత హామీ పత్రం రాయించుకుని బాలికను తిరిగి ఇంటికి పంపిస్తారు. స్వచ్ఛంద సంస్థలు, పిల్లల సంరక్షణ అధికారులు అవగాహన కల్పించి అడ్డుకున్నప్పటికీ సొంత గ్రామాల్లో కాకుండా పక్క గ్రామాలకు తీసుకెళ్లి చేస్తున్నట్లు సమాచారం. పూజారులు వయసు ధ్రువీకరణ పత్రాలు పరిశీలించిన తర్వాత వివాహాలు చేయిస్తే నియంత్రించే అవకాశం ఉంటుంది.

ఎవరికి ఫిర్యాదు చేయొచ్చు..

● పిల్లలకు పెళ్లిలు చేస్తున్నట్లు తెలిసిన వారు ఎవరైనా ఫిర్యాదు చేయొచ్చు. పోలీసులు, జిల్లా కలెక్టర్, జిల్లా జ్యుడీషియల్ మెజిస్ట్రేట్, మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఇలా ఏ అధికారులకు సమాచారం అందించవచ్చు. రాత పూర్వకంగా, నోటి మాటతో, ఉత్తరం, ఈమెయిల్, ఫోన్లో ఏవిధంగా అయినా సమాచారం చేరవేస్తే అడ్డుకట్ట పడుతోంది.

● బాల్య వివాహాలను నిలుపదల చేస్తూ కోర్టు ఆదేశించే అధికారముంది. ఈ నేరానికి బెయిల్ కూడా ఉండదు. బాలిక సంరక్షణకు జిల్లా స్థాయిలో కలెక్టర్, డివిజన్ స్థాయిలో ఆర్డీవో, ప్రాజెక్టు స్థాయిలో సీడీపీవోలు ఉన్నారు. మండల స్థాయిలో తహసీల్దార్, గ్రామ పరిధిలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్, పంచాయతీ కార్యదర్శి, వీఏవోలకు బాలికలను రక్షించే బాధ్యత ఉంటుంది.

● వయసు రాక ముందే పెళ్లి చేస్తున్నట్లు సమాచారం అందిస్తే వీరంతా స్పందించాల్సి ఉంటుంది. వివాహ నమోదు చట్టం నిబంధన కచ్చితంగా అమలు చేయాలి. ఇందుకోసం వధూవరుల వయసు ధ్రువీకరణ పత్రాలు పరిశీలించిన పిదప వివాహం చేయించేలా అధికారులు సమన్వయం చేసుకోవాలి.

చైతన్యం తెస్తే..

ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు బాల్య వివాహాలు చేసుకోవద్దని అవగాహన కల్పిస్తున్నప్పటికీ తల్లిదండ్రుల నిర్లక్ష్యంతో జరుగుతూనే ఉన్నాయి. ప్రసార సాధనలు, కళాజాతల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాలు చేస్తే అనర్థాలపై ప్రచారం చేస్తే వీటిని కొంత మేర అడ్డుకోవచ్చు. అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు స్థానికుల్లో చైతన్యం తేవాలి.

బాలికలకు రక్షణ..

పెళ్లి ఆపేసిన తర్వాత బాలికలను ఛైల్డ్ వెల్ఫేర్ పరిధిలోని వసతిగృహాల్లో వసతి కల్పించి రక్షణ కల్పిస్తారు. 18 ఏళ్లలోపు బలవంతపు వివాహాలు చేయకుండా తల్లిదండ్రులకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ చేస్తారు. కొన్ని సందర్భాల్లో మళ్లీ



అందుబాటులో కఠిన చట్టాలు..

● బాల్య వివాహాలకు సహకరించినా, చేసుకున్నాబాధ్యులకు శిక్ష విధించేలా కఠిన చట్టాలు అమలులో ఉన్నాయి. ప్రోహిబిషన్ ఆఫ్ ఛైల్డ్ మ్యారేజెస్ యాక్ట్ 2006 ప్రకారం 18 ఏళ్లలోపు ఆడపిల్లలు, 21 ఏళ్లలోపు మగ పిల్లలు బాలల కిందకు వస్తారు. వీరికి ఎట్టి పరిస్థితుల్లోనూ పెళ్లి చేయకూడదు.

● చిన్నతనంలో పెళ్లి చేసిన ఘటన కోర్టు వరకు వెళ్తే తీవ్ర పరిణామాలుంటాయి. ఇందుకు కారకులైన తల్లిదండ్రులు, సంరక్షకులు, పురోహితులు, స్నేహితులు, ఇరుగుపొరుగు వారు, అనుమతించిన కుల పెద్దలు, వివాహ ఏర్పాట్లకు సహకరించిన వారందరూ నిందితులే.. పెళ్లికి హాజరైన వారు కూడా ముద్దాయిలే అవుతారు. ఈ చట్టంలో నిందితులుగా గుర్తించిన వారికి సుమారు రెండేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.1 లక్ష జరిమానా విధించే అవకాశముంది.

కాలం చెల్లిన మందుల పంపిణీ

ఆందోళన చెందుతున్న రోగులు



కాలం చెల్లిన మందు బిళ్లలు

కమలాపూర్, న్యూస్‌టుడే: కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఆరోగ్య సిబ్బంది రోగులకు కాలం చెల్లిన మందులు పంపిణీ చేశారు. కమలాపూర్ మండలం గూడూర్‌కు చెందిన కరుణాకర్‌తోపాటు పలువురు రోగులు అనారోగ్య సమస్యతో ఆసుపత్రికి వెళ్లారు. రోగులు చెప్పిన సమస్య విన్న సిబ్బంది మందులు అందజేశారు. మందులు తీసుకున్న కరుణాకర్ అనే వ్యక్తి బయటకు వచ్చాక తనకు ఇచ్చిన మందులు చూసుకున్నాడు. అందులో ఉన్న అమాక్సీలిన్ క్యాప్సిల్ ఐపీ 500ఎంజీ మాత్రలపై కాలం చెల్లిన తేదిని చూసి అవాక్కైయ్యాడు. ఆ మాత్రలపై తయారీ తేదీ 2015 మార్చి కాగా, కాలం చెల్లిన తేదీ 2017 ఫిబ్రవరిగా ఉన్నాయి. బాధితులు ఇచ్చిన సమాచారం మేరకు ఆసుపత్రిలో పరిశీలించిన పాత్రికేయులకు మరిన్ని కాలం చెల్లిన మాత్రలు దర్శనమిచ్చాయి. ఆరోగ్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలం చెల్లిన మందులు పంపిణీ చేయడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్లక్ష్యంతో రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుకుంటున్న వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయమై 'న్యూస్‌టుడే' వైద్యాధికారి రాకేష్‌కుమార్‌ను వివరణ కోరగా ఇటీవల వచ్చిన మందుల్లో కొన్ని మాత్రలు కాలం చెల్లినవి వచ్చాయని, అయితే సిబ్బంది ఈ విషయాన్ని గమనించక వాటిని పంపిణీ చేశారన్నారు. వెంటనే తేరుకుని కాలం చెల్లిన మాత్రలు పూర్తిగా తొలగించామన్నారు.



మందులను చూపుతున్న బాధితుడు

'మనోధైర్యం కోల్పోతున్న నిరుద్యోగ యువత'



ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నేతలు

బాలసముద్రం, న్యూస్‌టుడే : పోరాటాలతో సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ యువతీయువకులు మనోధైర్యం కోల్పోతున్నారని తెదేపా అనుబంధ సంఘం తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాటోత్ సంతోష్‌నాయక్ పేర్కొన్నారు. డీఎస్సీ ప్రకటన జాప్యంపై మనస్తాపానికి గురై ఆదివారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో మన్నెపు రామకృష్ణ అనే నిరుద్యోగి నెల రోజులుగా మంచనపడి మృతి చెందారని చెప్పారు. సోమవారం హన్మకొండ నక్కలగుట్టలోని అంబేడ్కర్ కూడలిలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సంతోష్‌నాయక్ మాట్లాడుతూ.. ఉద్యోగాల భర్తీ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి యువతను మానసికంగా వేధిస్తూ నియంతలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం కోర్టు తీర్పును గౌరవించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నేతలు కుసుమ అఖిల్, మార్గం మహేష్, మేర్గు వెంకటేశ్, కోడెపాక సచిన్, వేణు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

నిట్ వసతిగృహంలో పొగలు



వసతిగృహం నుంచి వెలువడుతున్న దట్టమైన పొగ

నిట్‌క్యాంపస్, న్యూస్‌టుడే : జాతీయ సాంకేతిక విద్యా సంస్థ(ఎన్ఐటీ) వరంగల్ క్యాంపస్‌లోని ఐఎఫ్‌సీ-బీ కోర్టులో సోమవారం ఉదయం గ్యాస్ సిలిండర్ లీకేజీ కావడంతో మంటలు చెలరేగి పొగలు కమ్ముకోవడంతో సిబ్బంది ఉరుకులు పరుగులు తీశారు. అనంతరం స్వల్పంగా చెలరేగిన మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది. గ్యాస్ పైపులైన్ పైపులు తుప్పు పట్టి ఉండటంతో దాని నుంచి గ్యాస్ లీక్ అయిందని అధికారులు గుర్తించారు. లీకేజీ స్వల్పంగా జరగడం ఆ సమయంలో విద్యార్థులు, మెస్‌వర్కర్లు ఎవరూ లేకపోవడంతో ఎవరికీ హాని జరగకుండా త్రుటిలో ప్రమాదం తప్పినట్లైంది. ఫుడ్ కోర్టు నిర్వాహకులు పర్యవేక్షణ సరిగా చేయకపోవడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నట్లు పలువురు చర్చించుకున్నారు. ఈ అంశంపై నిట్ చీఫ్ వార్డెన్‌ను వివరణ 'న్యూస్‌టుడే' వివరణ కోరగా మెస్‌లో స్వల్ప స్థాయిలో పొగలు వచ్చాయని ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని చెప్పారు.

ప్రతి రెవెన్యూ గ్రామానికి రైతు సమన్వయ సమితి

వరంగల్ వ్యవసాయం,న్యూస్‌టుడే : వ్యవసాయ పథకాలు రైతులకు పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం రైతు సమన్వయ సమితిలను ఏర్పాటు చేయనుంది. సోమవారం సంబంధిత ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రతి రెవెన్యూ గ్రామంలో 15 మంది రైతులతో రైతు సమన్వయ సమితిని ఏర్పాటు చేస్తారు. వీరందరిని నామినెటెడ్ పద్ధతిలో నియమిస్తారు. వీరిలో ఒక్కరు కోఆర్డినేటర్‌గా మిగతా 14 మంది సభ్యులుగా ఉంటారు. మండల, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే సమితిలో 24 మంది చొప్పున ఎంపిక చేస్తారు. వీరిలో ఒక్కొక్కరు కోఆర్డినేటర్‌గా ఉంటారు. రాష్ట్ర స్థాయి సమితిలో మాత్రం 42 మందిని నామినెటెడ్ పద్ధతిలో నియమిస్తారు. రైతు తప్పకుండా రెవెన్యూ గ్రామ పరిధిలో నివాసముండాలి. ఆ గ్రామంలో వ్యవసాయ భూమి కలిగి ఉండి పంటలను సాగు చేస్తూ ఉండాలి. రైతు సమన్వయ సమితిలో తప్పకుండా 30 శాతం మహిళా రైతులు ఉండాలి. అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యమివ్వాల్సి ఉంటుంది. సెప్టెంబరు ఒకటి నుంచి 9వ తేదీలోపు ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 30న వ్యవసాయశాఖలోని జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతోపాటు గ్రామ స్థాయి వ్యవసాయ విస్తరణాధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, జిల్లా కలెక్టర్ల సలహా మేరకు వ్యవసాయాధికారులు సమితిలను ఎంపిక చేయాల్సి ఉంటుంది.

జనగామ

ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు

చేర్యాల, న్యూస్‌టుడే: అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభించారు. రామగళ్ల నరేశ్, రాజశేఖర్, కిరణ్‌కుమార్, రాకేశ్, నవీన్, క్రిష్ణవంశీ, భాను పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

జనగామటౌన్, న్యూస్‌టుడే:

కృష్ణ: **జయ జానకి నాయక** స్వర్ణ: **అర్జున్‌రెడ్డి**

దేవి: **లై**

వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

జనగామ టౌన్, న్యూస్‌టుడే: వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకుడు తాళ్లపల్లి కుమార్ డిమాండ్ చేశారు. ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు బిర్రు నగేశ్ అధ్యక్షతన సోమవారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వికలాంగుల సమస్యలపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ ఆందోళనల ఫలితంగానే రూ.1500 పింఛన్, ఇతర సౌకర్యాలు మంజూరయ్యాయన్నారు. వికలాంగులకు రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించేలా అన్ని పార్టీలు కృషి చేయాలని పేర్కొన్నారు. అర్హులైన వికలాంగులకు రెండు పడక గదుల ఇళ్లు మంజూరు చేయాలని, స్వయం ఉపాధి కోసం రుణాలు అందించాలని కోరారు. సమావేశంలో స్వరూప రెడ్డి, జంగిటి మమత, రేణుక, గజ్జి శంకర్, రాజు, సందీప్, సుధాకర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా వైద్యాధికారిణిని నియమించాలి

మద్దూరు, న్యూస్‌టుడే: మండలంలోని లద్నూరులో నిరంతరం వైద్యసేవలు అందించే ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మహిళా వైద్యాధికారిణిని నియమించాలని సర్పంచి పుట్ట రజిత అధికారులను కోరారు. గ్రామస్థులతో కలిసి సోమవారం ఆమె ఆసుపత్రిని పరిశీలించారు. ప్రసవాల కోసం ఆసుపత్రికి వచ్చే గర్భిణులు మహిళా వైద్యాధికారిణి లేకపోవటంతో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తున్నారన్నారు. ఇక్కడ పనిచేసే మహిళా వైద్యాధికారిణిని కొమురవెల్లి ఆరోగ్యకేంద్రానికి డిప్యూటేషన్‌పై పంపిన అధికారులు వెంటనే ఆమె డిప్యూటేషన్‌ను రద్దు చేసి తిరిగి లద్నూరు ఆరోగ్య కేంద్రానికి పంపించాలని కోరారు. ఆమె వెంట సొసైటీ డైరెక్టర్ కాసర్ల కనకరాజు, వెంకటరమణారెడ్డి, గ్రామస్థులు ఉన్నారు.

'బషీర్‌బాగ్ ఘటన స్ఫూర్తితో పోరాడాలి'

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: విద్యుత్తు ఛార్జీల పెంపుకు నిరసనగా పోరాడి అమరులైన బషీర్‌బాగ్ ఘటన స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలపై పోరాటాలు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బర్ల శ్రీరాములు అన్నారు. పట్టణంలోని గబ్బెట గోపాల్‌రెడ్డి భవనంలో నిర్వహించిన బషీర్‌బాగ్ అమరుల సంస్మరణ దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యుత్తు ఛార్జీల పెంపుపై అప్పట్లో బషీర్‌బాగ్‌లో నిరసన తెలుపుతున్న రైతులపై కాల్పులు జరిపిన నియంత చంద్రబాబు అన్నారు. దానికి నిరసనగా తెదేపా నుంచి బయటకు వచ్చినట్లు చెప్పుకుంటున్న కేసీఆర్ అదే పద్ధతిలో విద్యుత్తు ఛార్జీలను పెంచాలని చూస్తున్నాడని ఆరోపించారు. స్లాబ్ విధానంలో కాకుండా మొదటి యూనిట్ నుంచి విద్యుత్తు ఛార్జీలను పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాడని, ఈ వైఖరిని మానుకోవాలని సూచించారు. లేనిపక్షంలో చంద్రబాబు నాయుడుకు పట్టిన గతే కేసీఆర్‌కు పడుతుందన్నారు. కార్యక్రమంలో కేమిడి మల్లయ్య, పెద్ది యాదగిరిగౌడ్, యెంద్రు వైకుంఠం, సోమనాథ్, లక్ష్మీనారాయణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణ

జనగామ టౌన్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులకు పలు స్వయం ఉపాధి కల్పించే కోర్సుల్లో దీనదయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన, డీఆర్డీఏల ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు రాష్ట్ర కోఆర్డినేటర్ నీరజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యూటీషియన్, హోటల్ మేనేజ్‌మెంట్‌లలో శిక్షణ ఉంటుందని, 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు వారు అర్హులన్నారు. శిక్షణాకాలంలో ఉచిత భోజనం, వసతి సదుపాయాలు, శిక్షణ అనంతరం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈనెల 30వ తేదీ లోపు ఆసక్తిగల అభ్యర్థులు తమను సంప్రదించాలని సూచించారు.

మహిళలు స్వేచ్ఛగా జీవించాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ విజయభాస్కర్

బచ్చన్నపేట, న్యూస్‌టుడే: ప్రస్తుత పరిస్థితులలో మహిళలు ఒకరిపై ఆధారపడకుండా స్వేచ్ఛగా జీవించాలని అందుకు పొదుపును అలవరుచుకోవాలని తహసీల్దార్ విజయభాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఇందిరా కాంత్రి పథకం 9వ వార్షికోత్సవం మహాసభలు నిర్వహించారు. మంగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ఏపీజీవీబి బ్యాంకు మేనేజర్ ఆశాలతతో కలిసి మాట్లాడారు. ఐకేపిలో 2016-17 సంవత్సరానికిగానూ రూ.12 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. మహిళాలు బ్యాంకులలో రుణాలు తీసుకుని స్వయం ఉపాధిని పొందాలని, తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. పోచన్నపేట గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు పేపరుప్లేట్లు తయారు చేయడానికి రుణాలను అందించామని పేర్కొన్నారు. అలాగే స్త్రీనిధి రుణంలో పాడిగేదెలు, జిరాక్స్, కిరాణం, టైలరింగ్, టెంట్‌హౌజ్ వంటి జీవనోపాధి మార్గాలను ఎంచుకోవచ్చని తెలిపారు. నూతన ఎంఎస్ కార్యవర్గ ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో పనస అనిత, ఏపీ ఆనంద్‌కుమార్, ఏపీఎం నరేందర్, ఎంఎస్ కార్యదర్శి వంతూరి బాలమణి, కోశాధికారి రమాదేవి, నర్సింహులు, తిరుమల, విజయలక్ష్మి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి సమాచారం

జనగామటౌన్, న్యూస్‌టుడే:

★ ఓపీ వేళలు: ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం గం.2.00 వరకు ★ అత్యవసర సేవలు: 24గంటలు అందుబాటులో ఉంటాయి ★ ఆసుపత్రి ఫోన్ నెం. 08716-224108 ఆసుపత్రి అత్యవసర విభాగం ఫోన్ నెం:08716-223108 వివిధ విభాగాల్లో అందుబాటులో ఉండే వైద్యులు: స్త్రీవైద్య నిపుణులు: డాక్టర్ బి.ఛాయాదేవి, స్వప్న, స్వప్నరాథోడ్, విజేత

★ చిన్న పిల్లల విభాగం: డాక్టర్ శ్రీనివాస్ ★ చెవి, ముక్కు,గొంతు విభాగం: డాక్టర్ ఎస్.మహేశ్‌కుమార్ ★ ఎముకల చికిత్స విభాగం: డాక్టర్ బాలాజీ ★ జనరల్ సర్జన్ విభాగం: డాక్టర్ ఆర్.విద్యాసాగర్

★ మత్తు(అనెస్తీషియా) విభాగం: డాక్టర్ స్రవంతి, పాథలాజిస్ట్ విభాగం: డాక్టర్ సుంకరి నరేశ్ ★ దంత విభాగం: డాక్టర్ ఎస్.ప్రవీణ్ ★ సాధారణ చికిత్సల విభాగం: డాక్టర్ సుగుణాకర్‌రాజు, డాక్టర్ పూర్ణచందర్ ★ డ్యూటీ డాక్టర్ వివరాలు: ఆసుపత్రిలో నేడు డాక్టర్ సుగుణాకర్‌రాజు 24గంటల పాటు డ్యూటీ డాక్టర్‌గా అందుబాటులో ఉంటారు.

గోడపత్రికలు ఆవిష్కరణ



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

నర్మెట్ట, న్యూస్‌టుడే: కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానంను పునరుద్ధరించాలని కోరుతూ సెప్టెంబర్ 1వ తేదీన చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయ ఆవరణంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్, డీటీఎఫ్, యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలంటే సంఘాలన్నీ ఒక్క తాటిపైకి రావాలని కోరారు. అందుకు సెప్టెంబర్ 1వ తేదీని విద్రోహదినంగా పాటిస్తూ ఉపాధ్యాయులందరూ నల్లబ్యాడ్జీలు ధరించి కలెక్టర్ కార్యాలయాల ఎదుట సామూహిక ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి జగ్గారెడ్డి, టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి కొయ్యడ శ్రీరాములు, టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెద్ది వీరారెడ్డి, గోపగోని రాములు, గూడెల్లి అనిల్‌కుమర్, శ్యాముల్ ఆనంద్, గడ్డం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

జనగామ టౌన్, న్యూస్‌టుడే: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మీజిల్స్ రూబెల్లా టీకాల కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది సోమవారం స్థానిక ఎస్వీఆర్ కిడ్స్, కృష్ణవేణి, ఏబీవీ పాఠశాలల్లోని విద్యార్థులకు ఎంఆర్ టీకాలను వేశారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య అధికారి మెరాజుర్ రహ్మాన్ మాట్లాడుతూ పట్టణంలోని పలు పాఠశాలల్లో 13,234 మంది విద్యార్థులకు టీకాలు వేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మిలీనియం అధ్యక్షుడు కర్రె శ్రీనివాస్, జిల్లా గవర్నర్ లవకుమార్‌రెడ్డి, రంగరాజు ప్రవీణ్, భిక్షపతి, శ్రీనివాస్, లక్ష్మణ్, డాక్టర్ వంశీకృష్ణ, వనజాకుమారి, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సేవా దృక్పథం అలవరుచుకోవాలి




టై, బెల్టులు అందజేస్తున్న ఎంపీపీ శ్రీధర్

చేర్యాల, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సామాజిక సేవా దృక్పదాన్ని అలవరుచుకోవాలని ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ పిలుపునిచ్చారు. పట్టణానికి చెందిన అల్లం శ్రీనివాస్ కుమారుడు ప్రశాంత్ జ్ఞాపకార్థం స్థానిక జడ్పీఎస్ బాలికల పాఠశాల విద్యార్థినులకు ఉచితంగా టై, బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కె.మంజుభార్గవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ముస్త్యాల అరుణ, ఎంపీటీసీ సభ్యులు మహిపాల్‌రెడ్డి, ఎంఈవో రాములు, కొమ్ము నర్సింగరావు, ఉప సర్పంచి కొండయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

తెరాసలో చేరిక

ముత్తారం(పాలకుర్తి), న్యూస్‌టుడే: ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో సోమవారం ముత్తారంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు తెరాసలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించాలి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏసీపీ దుర్గయ్యాయాదవ్

పాలకుర్తి, న్యూస్‌టుడే: వినాయక విగ్రహాల నిమజ్జన వేడుకలను శాంతియుతంగా నిర్వహించాలని వర్ధన్నపేట ఏసీపీ దుర్గయ్యాయాదవ్ అన్నారు. పాలకుర్తి శివారులో నిమజ్జన వేడుకలకు ఏర్పాట్లను సోమవారం ఆయన, పాలకుర్తి సీఐ కరుణాసాగర్‌రెడ్డి, ఎస్సై వెంకటేశ్వర్లు పరిశీలించారు. విగ్రహాల ఊరేగింపులో భక్తులు మద్యం తాగకూడదన్నారు.

గ్యాస్ సరఫరా

జనగామ టౌన్, న్యూస్‌టుడే:

పట్టణ, మండలంలోని పలు గ్రామాలకు చెందిన భారత్ గ్యాస్ వినియోగదారులకు బుక్ చేసుకున్న 24గంటల్లోగా గ్యాస్ సరఫరా చేస్తున్నట్లు ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. అలాగే అత్యవసరంగా గ్యాస్ కావాల్సిన వారికి బుక్ చేసుకున్న వెంటనే మూడు గంటల్లో కూడా గ్యాస్ సరఫరా చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. సరఫరా ఇతర సమస్యల సమాచారం కోసం 08716-221725, 08716-223999 నెంబర్లను సంప్రదించాలని కోరారు. అలాగే 9440156789 ఆన్‌లైన్ నెంబర్ ద్వారా గ్యాస్ బుక్ చేసుకోవాలని సూచించారు.

★ జనగామ పట్టణ, మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఇండేన్ గ్యాస్ వినియోగదారులకు బుక్ చేసుకున్న 24గంటలలోపు సిలిండర్లను పంపిణీ చేయనున్నట్లు ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. సరఫరా ఇతర సమస్యలకు 9848594391 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

మద్దూరు తహసీల్దారుగా శైలజ



మద్దూరు, న్యూస్‌టుడే: మద్దూరు తహసీల్దారుగా శైలజ సోమవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారుగా పనిచేస్తున్న శైలజను పదోన్నతిపై స్థానిక కార్యాలయంలోనే కలెక్టరు ఆమెను తహసీల్దారుగా నియమించారు. కొమురవెల్లి మండలంలో డిప్యూటీ తహసీల్దారుగా పనిచేసిన శైలజ రెండ్రోజుల క్రితం డిప్యూటీ తహసీల్దారుగా మద్దూరుకు బదిలీపై వచ్చారు. బదిలీపై వచ్చిన మూడ్రోజులకు ఆమె తహసీల్దారుగా నియామకం కావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన శైలజను సిబ్బంది సన్మానించారు.

పాము కాటుతో బాలుడికి అస్వస్థత

వల్మిడి(పాలకుర్తి), న్యూస్‌టుడే: పాము కాటుతో బాలుడు అస్వస్థతకు గురైన సంఘటన పాలకుర్తి మండలం వల్మిడిలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. నీరటి యాకయ్య, రాణి దంపతుల కుమారుడు ఎన్.సాయి(7) ఇంటి ఆవరణలో ఆడుకుంటుండగా పాము కాటు వేసింది. అపస్మారక స్థితికి చేరిన బాలుడిని కుటుంబసభ్యులు పాలకుర్తిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేయించి వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లారు.

జనగామ

నేడు సాధారణ సమావేశం

జనగామ టౌన్, న్యూస్‌టుడే: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని మంగళవారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ ఈశ్వరయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి కౌన్సిలర్లు, అధికారులు సకాలంలో హాజరు కావాలని పేర్కొన్నారు. సమావేశం అనంతరం కౌన్సిల్‌లో చర్చించిన అంశాలను పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేసి వెల్లడిస్తామన్నారు.

నేడు 'జానపద జాతర' వేడుకలు : కలెక్టర్

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలో జానపద జాతర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ శ్రీదేవసేన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేడుకలలో భాగంగా జిల్లాలోని పలు మండలాల నుంచి వచ్చిన జానపద కళాకారులు తమ కళలను ప్రదర్శిస్తారన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు స్థానిక రైల్వేస్టేషన్ నుంచి జూబ్లీ ఫంక్షన్ హాల్ వరకు కళాకారులతో ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం ఫంక్షన్ హాల్‌లో వేడుకలు జరుగుతాయన్నారు. గత రెండేళ్లుగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారి జిల్లాలో వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. మరుగున పడిపోతున్న జానపద కళలను పరిరక్షించుకునేందుకు ప్రభుత్వం ప్రతిఏడు జానపద జాతర పేరుతో వేడుకలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. వేడుకలకు ప్రజలు, కళాకారులు, కళాభిమానులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నేడు మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక

కట్కూర్(బచ్చన్నపేట), న్యూస్‌టుడే: మండలంలోని కట్కూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నామని మండల విద్యాశాఖాధికారి జనార్ధన్ తెలిపారు. ఈవిషయమై సోమవారం మండల ఇన్‌ఛార్జి పీడీ కృష్ణారావుతో మాట్లాడినట్లు చెప్పారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 14-17 ఏళ్ల లోపు విద్యార్థినీ, విద్యార్థులు అర్హులన్నారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడలు నిర్వహించి ప్రతిభ చూపిన క్రీడాకారులను ఎంపిక చేస్తామన్నారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు ఆధార్‌కార్డు, పుట్టినతేదీ ధ్రువీకరణ పత్రాలు తీసుకుని పాఠశాలకు రావాలని పేర్కొన్నారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తామని తెలిపారు.

తక్షణమే రుణాలు విడుదల చేయాలి

తరిగొప్పుల, న్యూస్‌టుడే: గతంలో మంజూరైన ఎస్సీ సబ్సిడీ రుణాలను తక్షణమే విడుదల చేయాలని ఎస్సీ కులస్థులు డిమాండ్ చేశారు. మండలంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లడుతూ 2015-16 సంవత్సరానికి గాను మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ఎస్సీ సభ్యులు దరఖాస్తులు చేసుకోగా 42 మంది ఎంపిక అయినట్లు తెలిపారని ఇప్పుడు సబ్సిడీ రుణాల కోసం బ్యాంక్‌ల చుట్టూ అనేకసార్లు తిరిగినా సమాధానం దొరకడం లేదని ఆరోపించారు. ఈ సమావేశంలో జయరాజు, దాసు, రాజు, బాలయ్య, క్రిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు


జనగామ అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు కార్యక్రమ రాష్ట్ర సమన్వయకర్త నీరజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యూటీషియన్, హోటల్ మేనేజ్‌మెంట్ విభాగాలలో 10 నుంచి 35 ఏళ్ల లోపు వారికి మూడు నెలల పాటు శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణాకాలంలో ఉచిత భోజనం, వసతి, పుస్తకాలు, ఏకరూప దుస్తులు, రవాణా భత్యం, ట్యాబ్, నగదు ప్రోత్సాహకంతో పాటు ధ్రువీకరణ పత్రం అందిస్తామన్నారు. పది నుంచి డిగ్రీ చదువుకున్న ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 30లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వివరాలకు 8142554665, 8297316451 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

నేడు హుండీ ఆదాయం లెక్కింపు

కొడవటూర్(బచ్చన్నపేట),న్యూసటుడే: మండలంలోని కొడవటూర్ సిద్ధేశ్వరస్వామి ఆలయ ఆదాయం హుండీ లెక్కింపును మంగళవారం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రత్నాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆలయ పాలక మండలి ఛైర్మన్ బావండ్ల కృష్ణంరాజు, డైరెక్టర్ల సమక్షంలో నిర్వహించే హుండీ లెక్కింపుకు దేవాదాయశాఖ నుంచి పర్యవేక్షకులు హాజరవుతారని చెప్పారు. ప్రధాన పూజారి ఓంనమశివాయ, అర్చకులు సదాశివుడు, మహాశివుడు, సంగమేశ్వర్, ముక్తేశ్వర్, సిబ్బంది రాజేందర్‌రెడ్డి, మధు, సుధారాణి పాల్గొన్నారు.

విద్యుత్తు నియంత్రిక వద్ద పిచ్చి మొక్కల తొలగింపు

వడ్లకొండ(జనగామ రూరల్), న్యూస్‌టుడే: మండలంలోని వడ్లకొండ గ్రామ నడిబొడ్డున ప్రమాదకరంగా మారిన విద్యుత్తు నియంత్రిక చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. ఈనెల 27న ఈనాడులో ప్రచురితమైన 'ప్రమాదకరంగా విద్యుత్తు నియంత్రిక' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించారు. నియంత్రిక చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు, తీగజాతి మొక్కలను తొలగించారు. ఈనాడు కథనంతో సమస్య పరిష్కారం అవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ముందు...


తర్వాత..

రసాభాసగా పహాణీ ప్రక్షాళన కార్యక్రమం

సోలిపూర్(తరిగొప్పుల), న్యూస్‌టుడే: మండలంలోని సోలిపూర్ గ్రామంలో తహసీల్దార్ మహ్మద్ సలీం ఆధ్వర్యంలో నిర్వహించిన పహాణీ ప్రక్షాళన కార్యక్రమం రసాభాసగా జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు తాము గతంలో ముద్దసాని వంశీయుల నుండి భూములు కొనుగోలు చేశామని, ఇప్పుడు ఆ భూములను పట్టా చేయించుకోవాలనుకుంటే వారి వారసులు కోర్టులలో కేసులు వేస్తున్నారని తహసీల్దార్ ఎదుట విన్నవించారు. స్పందించిన తహసీల్దార్ 1988 నుండి దీనిపై కోర్టులో కేసు నడుస్తుందని 1988 ముందు కొనుగోలు చేసిన వాటిపై విచారణ చేసి రైతులకు తప్పకుండా న్యాయం చేస్తామని తెలిపారు. కోర్టు కేసు పరిధిలో ఉన్న భూమిపై మాత్రం తీర్పు వచ్చేంత వరకు ఎదురుచూడాలన్నారు. ముద్దసాని వంశీయుల వివరణ కోరగా గతంలో పెద్దలు భూములు అమ్మిన మాట వాస్తవమేనని ఆధారాలతో వస్తే తప్పకుండా సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచి ముద్దసాని పద్మజవెంకట్ రెడ్డి, ఉపసర్పంచి చెవిటి అర్జున్, గిర్ధావార్ వంశీకృష్ణ, వీఆర్వోలు జయాలు, అంజయ్య, రవి, గంగారాజు, రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.


పహాణీ ప్రక్షాళన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: నేరెళ్ల ఘటన బాధితులకు ప్రభుత్వం పరిహారం అందించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు ఉడుగుల రమేశ్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో దళితులపై జరిగిన దాడులను నిరసిస్తూ సోమవారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద భారతీయ జనతా దళిత మోర్చా ఆధ్వర్యంలో ఒకరోజు దీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ దీక్షకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెరాస అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగాయన్నారు. నేరెళ్ల ఘటనలో ఎస్సైని సస్పెండ్ చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. ఘటనపై జిల్లా ఎస్పీని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నేరెళ్ల బాధితులకు ప్రభుత్వం పరిహారం అందించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కొలిపాక సుధాకర్, ప్రధాన కార్యదర్శి కుంటి రాంచందర్, మోత్కుపల్లి ఆగయ్య, గుర్రం బాబు, హరిశ్చంద్రగుప్త, దేవరాయ ఎల్లయ్య, పిట్టల సత్యం, లక్ష్మణ్, గండి నాగరాజు, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


దీక్షలో పాల్గొన్న దళిత మోర్చా నాయకులు

'సీపీఎస్ అంతం.. పీఆర్‌టీయూ పంతం'

బచ్చన్నపేట: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సెప్టెంబర్1న మండల కేంద్రంతో పాటు జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శనలు, ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం మండలాధ్యక్షుడు శివగారి కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 1న బచ్చన్నపేటలో పనిచేస్తున్న అందరూ సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూకల ఎల్లారెడ్డి, సంతోశ్, దేవేందర్, కేశవరావు, ప్రవీణ్‌కుమార్, రాజిరెడ్డి, ప్రశాంత్, నర్సింహులు, యాదయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కిరణ్‌కుమార్

ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మించుకోవాల్సిందే

అడవికేశ్వాపూర్, వెంకిర్యాల, గోపరాజుపల్లి(జనగామ రూరల్), న్యూస్‌టుడే: జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క కుటుంబం మరుగుదొడ్డిని నిర్మించుకోవాల్సిందేనని ఎంపీడీవో ఎండీ హాషీం అన్నారు. మండలంలోని అడవికేశ్వాపూర్ శివారు దోనబావితండా, వెంకిర్యాల, గోపరాజుపల్లి గ్రామాల్లో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా దోనబావితండాలో గిరిజనులకు మరుగుదొడ్ల నిర్మాణాలతో కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించి మరుగుదొడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. వెంకిర్యాలలో ఈత మొక్కల సంరక్షణ, గోపరాజుపల్లిలో తమ్మడపల్లి-గోపరాజుపల్లి రహదారికి ఇరువైపులా ఉపాధి హామీలో నాటుతున్న మొక్కలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చిక్కుడు భిక్షపతి, టీఏ రవీందర్, ఎఫ్ఏలు శ్రీలత, ఆంజనేయులు, నీలిమ పాల్గొన్నారు.

నియామకం

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: తెలంగాణ విద్యార్థి ఐకాస జిల్లా కోకన్వీనర్‌గా పట్టణానికి చెందిన మజ్జిగ ప్రశాంత్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు బాల్దె మహేందర్ తెలిపారు. సోమవారం స్థానికంగా జరిగిన విద్యార్థి ఐకాస సమావేశంలో ప్రశాంత్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు విద్యార్థి ఐకాస బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ ఐకాస ఛైర్మన్ కోదండరాం, విద్యార్థి ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్, తెలంగాణ ఐకాస జిల్లా అధ్యక్షుడు ఆకుల సతీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఏకగ్రీవ ఎన్నిక

కొమురవెల్లి(చేర్యాల), న్యూస్‌టుడే: విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) కొమురవెల్లి మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు చేర్యాల మండల కమిటీ అధ్యక్షుడు రాళ్లబండి పరిపూర్ణం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా సాములపల్లి కనకచారి, ప్రధాన కార్యదర్శిగా పబ్బోజు చంద్రమౌళి, కోశాధికారిగా మూటకోడూరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా పబ్బోజు ఉప్పలాచారి, సహాయ కార్యదర్శిగా సద్గుణాచారి, గౌరవ అధ్యక్షులుగా పబ్బోజు విజేందర్, పబ్బోజు రాములుచారి, సభ్యులుగా మేర్గోజు కనకాచారి, గాంధారి శ్రీనివాస్, పి.బాలాచారి, ఆర్.లక్ష్మీనర్సయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు.

అసోసియేషన్ ఎన్నిక

చేర్యాల, న్యూస్‌టుడే: 'శ్రీమాత స్కూల్ బస్‌డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్' నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. స్థానికంగా సోమవారం జరిగిన ఎన్నికల్లో నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా శివగారి అంజయ్య, అధ్యక్షుడిగా కాటం అంజయ్య, కొన్యాల మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పొన్నం మధు, సహాయ కార్యదర్శిగా హరిశంకర్, కోశాధికారిగా ఎం.బుచ్చిమల్లారెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

డీవైఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక

బచ్చన్నపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని డీవైఎఫ్ఐ మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగు బాలకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా జి.నాగరాజు, కార్యదర్శిగా సెవాస్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ యువతీ, యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతామన్నారు.

కుల వృత్తులకు అండగా తెరాస ప్రభుత్వం

చేర్యాల, న్యూస్‌టుడే: కనుమరుగవుతున్న కులవృత్తులను కాపాడాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం పాటుపడుతోందని తెరాస యూత్ మండలాధ్యక్షుడు శివగారి అంజయ్య, తెరాసవీ మండలాధ్యక్షుడు మంగోలు చంటీలు అన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతిపక్షాలు అక్కరకురాని విమర్శలు మానుకొని బంగారు తెలంగాణ సాధనకు కలిసిరావాలని కోరారు. సమావేశంలో బొంగు సురేందర్‌రెడ్డి, చింతల పరశురాములు, దేవర చంద్రారెడ్డి, పచ్చిమడ్ల సిద్దులు, సాయి, పచ్చిమడ్ల సతీశ్, కాసుల శ్రీనివాస్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలి

చేర్యాల, న్యూస్‌టుడే: పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు 'గౌడ ఉద్యోగుల సేవా సంఘం' అధ్యక్ష, కార్యదర్శులు అంబటి సిద్దయ్య, అంబాల వెంకటేశ్‌గౌడ్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు చేర్యాల, మద్దూరు, బచ్చన్నపేట, నర్మెట్ట మండలాలకు చెందిన గౌడ విద్యార్థులు తమ వివరాలు తెలియజేయాల్సిందిగా కోరారు. ఇతర వివరాలకు 8019440533, 9948458531 నెంబర్లకు ఫోన్ చేయాలని పేర్కొన్నారు.

YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, PAINTS, HOMEO ... BABY CARE CENTERS ... COOKING ... FITNESS ... ASTROLOGY ... HOME DELIVERY ... LOST & FOUND
GIFTS, COURIERS, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కొత్త కాన్సెప్ట్‌తో సొంత ఇల్లు, కారు మరియు జీవితంలో ఆర్థికంగా స్థిరపడాలనుకునే వారికి స్వాగతం ✆ 9063446007/ 9121647479

ప్లాస్టిక్ పరిశ్రమ – మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ ప్రై॥ ✆ 95818 75105.

ఖాళీగా ఉన్నారా? పార్ట్/ ఫుల్‌టైం వర్క్. ప్రతిరోజు 2/3 గంటలు మీ తీరిక సమయంలోనే. పూర్తి వివరాలకు అపాయింట్‌మెంట్ కొరకు సంప్ర: 9985090309.

EDUCATION

B.Sc. (Agriculture) icar acredited low fee. Limited Seats. Ph.D. (Regular/Part Time) Cell: 79012 42909, 96761 18505.

కేవలము 2 1/2 నెలల్లోనే ఇంటర్/ డిగ్రీ, బిటెక్, ఎంటెక్, MBA, M.Phil, P.hD. పూర్తి. Eligible for Govt. & Private Jobs. C/o. DSR కాలేజీ, HNK. Cell: 9346634381.

HEALTH CARE

Dr. Pilli Sambashiva Rao, Former Director of Health, Senior ENT & Head & Neck Surgeon. Aravinda Hospitals, Near Laxmi talkies, JPN Road, Warangal. 0870- 2426564.

PROFESSIONAL SERVICES

VAASTU

వాస్తుజగతంలో అద్భుతాలను సృష్టించిన వాస్తు ఎనర్జి- స్కానర్ & లేఖర్ యాంటినా ద్వారా వైజ్ఞానికంగా సరళ వాస్తు సలహాలను ఉచితంగా చెప్పబడును. 8500967548.

REAL ESTATE

HOUSE FOR SALE

వరంగల్ కాకతీయ టాకీస్ ఎదురుగా 209 చ.గ.లలో గల పాత గూన ఇల్లు అమ్మబడును. కావాల్సినవారు వెంటనే సంప్రదించగలరు. సెల్: 83285 67348.

PLOT FOR SALE

సమత వెంచర్స్ భీమారంలో 200 ఫీట్ల NH2 రింగ్ రోడ్‌లో 1000 గజముల ప్లాటు రోడ్ ఫేసింగ్ గలది అమ్మబడును. పక్కా రిజిస్ట్రేషన్ కలదు. సం॥ 9399913107, 8686904586.

హన్మకొండ- ములుగు రోడ్ చౌరస్తాకు అతి సమీపంలో 200, 300, 400 చ.గ.ల ఓపెన్ ప్లాట్లు, ఇండిపెండెంట్ హౌజ్‌లు కట్టించి ఇవ్వబడును. సంప్ర: 9391229440, 7799258941.

LEASE / RENT

HNK REC మయూరి గార్డెన్ వెనుక 2500 Sft గల మ్యారేజ్ హాల్ & అదాలత్ సెంటర్‌లో 5 షాపులు కిరాయికి లేదా Lease కు ఇవ్వబడును. 9347368903.

SITUATIONS VACANT

Wanted Teachers to teach English, Physics & Cook, Wardens (M/F), Workers (M/F) in Blue Bells H.School, Oglapur, Wgl. (R). Cont: 7075005005, 9515588995.

మీ జిల్లాలోని మా కంపెనీలో జాబ్ చేయుటకు సూ॥వైజర్స్, కం॥ ఆపరేటర్స్, టీం లీడర్స్, ఇంచార్జెస్, రిసెప్షనిస్ట్ కావలెను. జీ: 13,000+OT రూం+మీల్స్ ఫ్రీ. ✆ 7097678969

Hydలో 5 Star Hotelsలో, ఫిలిం యాక్టర్స్ & VIP పార్టీకి క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. వ: 18-30, రూం+మీల్స్ ఫ్రీ. జీ: 12,000- 14,500/- ✆ 8187842675, 7702136573.

Wgl, Hnk, Kzp లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, పెట్రోల్ పంపులో ఫిల్లర్స్, హౌస్ కీపింగ్, మార్కెటింగ్‌కు స్త్రీ, పురుషులు కావలెను. 7075082144.

తెలంగాణ వార్తలు న్యూస్ ఛానల్‌లో న్యూస్ రిపోర్టర్స్ కావలెను. Q: ఇంటర్, డిగ్రీ. జీ: 18,000/- ✆ 9703241280/ 9393877596.

జీతం: 8000-15000 వరకు ఉచితవసతి భోజనం చదువున్న లేకున్న ఉచిత నర్సింగ్ ట్రైనింగ్ ఇచ్చి స్త్రీ/పులకు నర్సింగ్‌కేర్ జాబ్ చూపించబడును. 9966310431/ 9010137634.

S.K.V.R కంపెనీలకు BSC కెమిస్ట్రీ, ITI ఆల్‌ట్రేడ్స్ హెల్పర్స్, ప్యాకర్స్, సూ॥వైజర్స్ కావలెను. జీతం: 10,000/- to 17,000/- PM రూం+మీల్స్ సౌకర్యం. ✆ 9705549598/ 9553633437.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

GNM నర్సులు మరియు ఆయాలు కావలెను. Cont: గార్డియన్ హాస్పిటల్, Opp: L.B. కాలేజి, ములుగు 'X' రోడ్, వరంగల్.

Wanted Business Development Managers for MNC Company to work in Wgl, Age 26 above. Qualification: Min. Degree. Salary: PA 2 Lac & Incentives. 8096147410.

ఆయా కావలెను. USA లో ఉండటానికి 1 సం॥ పాపను చూసుకోవడానికి విజిటింగ్ వీసా కల్గిన వారికి ప్రాధాన్యం. 8639875531.

ప్రముఖ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్‌లో పనిచేయుటకు లేడి రిసెప్షనిస్ట్ & ఆఫీస్ బాయ్ కావలెను. Qly: Any డిగ్రీ. సంప్ర॥ 9866974972, 9440011067.

మీ జిల్లాలో & Hydలో గల కంపెనీలకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీ: 10వేలు to 17 వేలు/ pm రూం+మీ. సౌకర్యం చదువులేని వారికి కూడా ✆ 9951037941.

Wanted Drivers for Goods Vehicle. Sal: 12000/-, Daily Batha 100/-. Add: Sahithi Industries, Rampur. 9494057996, 9989057996.

ట్రాక్టర్ డ్రైవర్స్ వెంటనే కావలెను. సంప్ర: KUC Road, కొత్తూర్ X రోడ్, హన్మకొండ. Cell: 9849144418, 9494805259.

Wgl, Hnk లోకల్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ & సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంటుగా కావలెను. జీ: 7000- 9000/-, Ph: 8297193237.

శాస్త్రిబామ్‌నకు జనగాం, మహబూబాబాద్, పరకాల, భూపాలపల్లి, ములుగు, ఏటూరునాగారం, స్టేషన్‌ఘన్‌పూర్‌లలో డిస్ట్రిబ్యూటర్లు కావలెను. Ph: 7416334488.

మా ఆఫీసులో హిందీ, ఇంగ్లీష్‌లో మాట్లాడే వాక్చాతుర్యం గల లేడి కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. HNK చౌరస్తా. Sal: 4000-6000, Cont: 9346629046.

Wanted Teachers to Teach English and Maths for Classes 1 to 6. Samatha Modern High School. 9440660860.

CA Office at HNK wanted IPCC/ M.Com Pass Candidates to work for 2 Years in GST. Persons having full grip in Computers, Accounts, Taxation are Only needed. High Salary will be paid no Ph. Enquiry for salary. Walk in Today. Ph: 9701084888.

CA Office at HNK Wanted Data Entry Operators (Ladies Only) with full Knowledge of Typing and Computer Applications, Good Salary, Must Work 1 Year. Cell: 9701084888.

Ward Boys (2PM- 10PM) & GNM'S for Balaji Hospital, SVN Road, Opp Ramlaxman theatre, Wgl. Contact: 9963641616, 0870-2501919.

FACULTY / TEACHERS

Lady Teachers from Wgl City only Pre Primary & Eng, Maths, Soc, Sci, Comp, Bio. Complete EM Background. ST. Thomos School, Labour Colony, Wgl, 9849397927.

DRIVERS

లైఫ్ స్టయిల్ ఫర్నీచర్, కరీంనగర్ గాంధీ రోడ్‌లో పని చేయుటకు Tata Ace, Ashok Layland, Ape ట్రాలీ నడుపుటకు లైసన్స్ బ్యాడ్జీ కల్గిన వర్కర్ కం డ్రైవర్స్ కావలెను. జీతం: 7000/-, ఉచిత వసతి. సెల్: 99498 63130.

TOURS & TRAVELS

కావేరిపుష్కరాలు, శ్రీరంగం, మైసూర్, శృంగేరి, గోకర్ణం, మూకాంబిక 7 రో॥ 7200/-10-9 & 15-9 ★ కాశి మిని టూర్, కాశి, ప్రయాగ. 3రో॥ వ॥ భో॥ 3000/- sep-4 సత్యసాయి సేవాసమాజ్ 9618933189.

కావేరి పుష్కరాలు శ్రీరంగం, రామేశ్వరం, తంజావూరు, చిదంబరం, త్రివేండ్రం, కన్యాకుమారి+ 30 క్షేత్రాలు, Sep 15 న A.C. యాత్ర, దసరాకి Sep 26 న పూరి 5 రో॥ యాత్ర, లక్ష్మీటూర్స్ ✆ 98662 46466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

విభిన్న ఆవిష్కరణల సమాహారమే ఇంజినీరింగ్

❒ ఆచార్య పీజీశాస్త్రి ❒ ఎన్ఐటీలో విద్యార్థి మండలి కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం



మాట్లాడుతున్న స్టూడెంట్ కౌన్సిల్ అధ్యక్షుడు హర్షవర్ధన్



ఆచార్య పీజీ.శాస్త్రి

నిట్‌క్యాంపస్, న్యూస్‌టుడే: విభిన్నంగా ఆలోచించడం, ఆవిష్కరణల సమాహారమే ఇంజినీరింగ్ విద్య అని ఆర్ఈసీ పూర్వ ప్రిన్సిపల్ ఆచార్య పీజీ.శాస్త్రి అన్నారు. నిట్ విద్యార్థి మండలి కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం నిట్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. నిట్ డైరెక్టర్ ఆచార్య జీఆర్‌సీ.రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్ఈసీ మాజీ ప్రిన్సిపల్ పీజీ శాస్త్రి మాట్లాడుతూ.. గడిచిన 30 ఏళ్లలో ఇంజినీరింగ్ విద్యలో ఎన్నో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయన్నారు. ఒకప్పటి ఇంజినీరింగ్‌కు, ఇప్పటికి వ్యత్యాసం కనిపిస్తుందన్నారు. సమాజం మాత్రం విభిన్నంగా ఆలోచించడం, కొత్త ఆవిష్కరణలు చేపట్టే ఇంజినీర్లు కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఎన్ఐటీ వంటి విద్యాసంస్థల్లో విద్యార్థులకు మండలి ఎంతో ఆవశ్యకమన్నారు. నిట్ సంచాలకులు జీఆర్‌సీరెడ్డి ప్రసంగిస్తూ.. విద్యార్థి మండలిలో గెలుపొందిన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. స్టూడెంట్ కౌన్సిల్ అధ్యక్షుడు హర్షవర్ధన్ మాట్లాడుతూ.. ఎన్ఐటీలోని విద్యార్థుల అభిప్రాయాలు తెలపడానికి ప్రతిరూపం విద్యార్థి మండలి అన్నారు. ఈ ఏడాది ఎన్నికైన కార్యవర్గం ఎన్ఐటీలో సమస్యల లాగ్, ఐడియాస్ లాగ్‌లుగా విభజించుకొని గతంలో కౌన్సిల్ కార్యవర్గం కంటే ఉత్తమంగా పనిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నిట్ విద్యార్థి వ్యవహారాల విభాగం డీన్ ఎస్‌వీఎస్‌ఎ.రమణారెడ్డి, నిట్ అలుమ్ని రమ్య కృష్ణ, పలు విభాగాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు

భద్రాచలంరోడ్‌కు తరలిపోనున్న కాకతీయ డ్రైవర్లు



కాకతీయ ప్యాసింజరు

కాజీపేట, న్యూ స్‌టుడే : కాజీపేట లోకో రన్నింగ్ విభాగం నుంచి మరికొందరూ డ్రైవర్లు తరలిపోనున్నారు. ఇప్పటికే అనేక మంది విజయవాడకు తరలివెళ్లారు. వీటిని వెనక్కు తీసుకురావాలని ఆందోళన చేస్తుండగా తాజాగా కాకతీయ ప్యాసింజరు రైలు లింకులు(డ్రైవర్‌ల)లను భద్రాచలం రోడ్‌కు తరలించడానికి రైల్వే అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.. క్రమంగా ఒక్కో డ్రైవర్‌ను కాజీపేట నుంచి తరలించి, ఈ స్టేషన్ ప్రాధాన్యాన్ని తగ్గించేందుకు కుట్ర జరుగుతుందనే ఆరోపణలున్నాయి. రైళ్లను నడిపే డ్రైవర్లకు కాజీపేట లోకోరన్నింగ్ (లాబీ)లో విధులు కేటాయిస్తారు. ప్రస్తుతం ఇక్కడి నుంచే అనేక రైళ్లకు విధులను కేటాయిస్తున్నారు. ఒక రైలుకు కేటాయించే డ్రైవర్లను లింకులుగా పిలుస్తారు. ప్రస్తుతం కాజీపేట నుంచి భద్రాచలం రోడ్ వరకు కాకతీయ ప్యాసింజర్‌కు కాజీపేట డ్రైవర్‌లే నడుపుతున్నారు. కానీ ఇప్పుడు కాజీపేట నుంచి వీరిని తొలగించి భద్రాచలం రోడ్ నుంచి కేటాయించాలని అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ విషయంలో అధికారులు కార్మిక సంఘాల నేతల అభిప్రాయాలను కోరింది. కానీ దీనికి రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ఒప్పుకోలేదని సంఘ్ నేత శ్రీనివాసు తెలిపారు. దీనికి బదులుగా మరో డ్రైవర్‌ను ముందుగానే ఇస్తేనే ఆలోచిస్తామని స్పష్టం చేశారు. దీనిపై అధికారులు ఒక డ్రైవర్‌కు బదులుగా మరొకరిని ఇవ్వడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే 20 మంది వరకు విజయవాడకు తరలించారు. తాజాగా మరి కొంతమందిని విజయవాడకు తరలిస్తే వివాదాలు తలెత్తుతాయనే ఉద్దేశంతో భద్రాచలం రోడ్‌కు తరలించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని కార్మిక సంఘ నాయకులు అంటున్నారు.

కల్యాణ మండపం పనుల పరిశీలన

వేయిస్తంభాల గుడిని సందర్శించిన ఎమ్మెల్యే వినయ్



మండపం పనులను పరిశీలిస్తున్న పశ్చిమ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

హన్మకొండచౌరస్తా, న్యూస్‌టుడే: కాకతీయ కళా ప్రాభవానికి సజీవ సాక్ష్యం, చరిత్రకారులు పర్యాటకుల మదిలో చెరగని ముద్ర వేసుకున్న అపురూప కట్టడం, ప్రాచీన శిల్పకళా నైపుణ్యానికి నిలువెత్తు నిదర్శనం హన్మకొండలో కాకతీయులు నిర్మించిన వేయిస్తంభాల రుద్రేశ్వరాలయం. అలాంటి కట్టడం ఇప్పుడు నిర్లక్ష్యపు చీకట్లలో మగ్గిపోతుంది. దానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రారంభించిన పనులు సజావుగా ముందుకు పోవడంలేదు. దానిలో భాగంగా సోమవారం 'ఈనాడు' ప్రధాన సంచికలో 15వ పేజీలో **'కట్టింది...మాటల**

ఈనాడు కథనానికి స్పందన

కోటలే! అనే శీర్షికన కథనం ప్రచురితం కావడంతో సోమవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ స్పందించి సంబంధిత అధికారులతో కలిసి వేయిస్తంభాల దేవాలయంలో ఆగిపోయిన కల్యాణ మండపం పనులను పరిశీలించారు. పనులు ఆగి పోవడానికిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో కల్యాణ పండపం అద్భుతంగా ఉండేదని గుర్తు చేశారు. అది కూలిపోయే పరిస్థితిలో ఉండటంతో 2006లో కేంద్ర పురావస్తుశాఖ ఆధ్వర్యంలో మరమ్మతు పనులు చేపట్టారని కానీ అవి అసంపూర్తిగా నిలిచి పోయాయన్నారు. శిల్పి శివకుమార్‌కు రావాల్సిన కొన్ని బిల్లులు సకాలంలో చెల్లించని మూలంగా పనులు ఆగిపోయాయని, వాటిని సత్వరమే చెల్లించి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర పురావస్తు శాఖ అధికారులను కోరారు. అవసరమైతే త్వరలో దిల్లీ వెళ్లి సమస్యను సదరు శాఖ కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. బడ్జెట్‌ను పూర్తి స్థాయిలో విడుదల చేయించి వచ్చే ఉగాది వరకు ఈ ఆలయాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పురావస్తు, పర్యాటక శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్రపురావస్తు శాఖ జిల్లా అధికారి మల్లేశం, ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ, ఈవో రాజేందర్‌రావు, రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ ఛైర్మన్ వాసుదేవరెడ్డి, చరిత్ర పరిశోధకుడు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

జులైవాడ, న్యూస్‌టుడే: ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం మంగళవారం ఉదయం 11 గంటల నుంచి 12 వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్-2 డిపో మేనేజర్ కేశరాజు భానుకిరణ్ ప్రకటనలో తెలిపారు. మంగపేట, ఏటూరునాగారం, తాడ్వాయి, గోవిందరావుపేట, వెంకటాపురం, ములుగు, కన్నాయిగూడెం, ఆత్మకూరు తదితర మండలాలకు, రూట్లకు చెందిన ప్రయాణికులు వారి సలహాలు, ఫిర్యాదులను 99592 26048, 73828 54316 గల ఫోన్ నంబర్లకు తెలియజేయాలని ఆయన కోరారు.

యథేచ్ఛగా ఇసుక దోపిడీ

- అనుమతుల పేరిట అక్రమ తవ్వకాలు
- చోద్యం చూస్తున్న అధికారులు

దేవరుప్పుల, న్యూస్‌టుడే

దేవరుప్పుల మండలంలోని వాగు నుంచి ఇసుక దోపిడీ యథేచ్ఛగా సాగిపోతోంది. ఈ వాగులోని ఇసుక అక్రమార్కులకు కాసుల పంట పండిస్తోంది. ఏకంగా వాగులో పొక్లెయిన్లతో ఇసుక తవ్వి లారీల్లో అక్రమంగా తరలిస్తున్నారు. ఇసుకను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. కొందరు గుత్తేదారులు రెండుపడకగదుల ఇళ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణాల పేరిట ఇసుకను తవ్వి తరలిస్తున్నారు. ఇసుక తవ్వకాల్లో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. ఇసుక దొంగలపై చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ, పోలీసు అధికారులు చోద్యం చూస్తున్నారు. మరో వైపు ఇసుక తరలింపును స్థానిక ప్రజలు, రైతులు అడ్డుకుంటుండడంతో పలు వివాదాలకు దారి తీస్తోంది. ఇసుకను అక్రమంగా తవ్వుకొని తీసుకెళ్తున్నారని, వాగు పరివాహక ప్రాంతంలోని తమ పొలాల్లో భూగర్భ జలాలు తగ్గిపోవడంతో సాగునీరందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. రెండు రోజుల క్రితం మన్‌పహాడ్‌లో ఇసుక ట్రాక్టర్లను రైతులు అడ్డుకోవడం వివాదాస్పదమైంది.

దేవరుప్పుల మండలాన్ని రెండుగా చీలుస్తూ పెద్ద వాగు ప్రవహిస్తోంది. ఈ వాగులోని ఇసుక నాణ్యమైనది కావడంతో గుత్తేదారులు, అక్రమార్కుల కన్ను ఈ వాగుపై పడింది. గొల్లపల్లి, మన్‌పహాడ్, దేవరుప్పుల తదితర గ్రామాల సమీపంలో తారురోడ్డు ఉండడంతో ఈ వాగు నుంచి లారీలు, ట్రాక్టర్లలో ఇసుకను తరలించడం సులువుగా మారింది.

ప్రభుత్వ భవనాల నిర్మాణం పేరుతో..

కొందరు గుత్తేదారులు ప్రభుత్వ భవనాలు, రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణం పేరిట అధికారుల నుంచి అనుమతులు తెచ్చుకుంటున్నారు. అనుమతించిన దాని కంటే అధిక పరిమాణంలో ఇసుకను తరలించి అమ్ముకుంటున్నారు. తమ ఇంటి అవసరాల కోసం కొద్దిగా ఇసుక తీసుకెళ్లినా అడ్డుకునే అధికారులు.. అక్రమార్కులు లారీల కొద్దీ ఇసుకను దోచుకుంటున్నా పట్టించుకోవడం లేదని మండల రైతులు ఆరోపిస్తున్నారు.



మన్‌పహాడ్‌లో వాగులో పొక్లెయిన్‌తో ఇసుక తవ్వుతున్న దృశ్యం

నిబంధనల ఉల్లంఘన

ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. వాగులో మేట వేసిన ఇసుకను మాత్రమే తవ్వి తీయాలి. తవ్వకాల్లో యంత్రాలను వినియోగించవద్దు. కూలీలతో మాత్రమే తవ్వకాలు చేపట్టాలి. రెండు లేదా మూడు మీటర్ల లోతు వరకే తవ్వాలి. వంతెనల నుంచి అర కిలోమీటరు దూరం వరకు ఇసుక తవ్వకూడదు. దేవరుప్పుల మండలంలో భూగర్భజలాల మట్టం తగ్గిపోవడంతో ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని డార్క్ ఏరియాగా గుర్తించింది. ఈ వాగు నుంచి ఇసుక తరలింపును నిలువరిస్తూ గతంలోనే నిబంధనలు విధించింది. గుత్తేదారులు ఈ నిబంధనలకు నీళ్లు వదిలి ఇసుకను తవ్వి తరలిస్తున్నారు. గుత్తేదారుకు ఎడాపెడా అనుమతులు ఇస్తున్న అధికారులు ఇసుక తరలింపును పర్యవేక్షించడం లేదు. ఇసుక తవ్వకాలు, రవాణాపై ఎటువంటి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయలేదు. ఎంత ఇసుకకు అనుమతి ఇచ్చారు.. ఎంత రవాణా చేస్తున్నారో పరిశీలించే యంత్రాంగం లేదు. రాత్రి వేళల్లో వాగు వద్ద పూర్తిగా నిఘా కొరవడింది. వేలాది క్యూబిక్ మీటర్ల ఇసుకను దొంగచాటుగా తరలిస్తున్నారు.

పడిపోయిన భూగర్భజలాలు

వాగులోని ఇసుకను యథేచ్ఛగా తోడేస్తుండడంతో మండలంలో భూగర్భ జలమట్టం కనీస స్థాయికి పడిపోయింది. ఇసుక తరలింపును నిషేధించిన ప్రభుత్వం.. అనుమతులు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని రైతులు ప్రశ్నిస్తున్నారు. గత నెలలో పాలకుర్తి మండలం బమ్మెరలో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణానికి ఇసుక తీసుకెళ్లేందుకు గుత్తేదారుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. గుత్తేదారు ఏకంగా గొల్లపల్లి వంతెన సమీపంలో పొక్లెయిన్‌తో ఇసుక తవ్వకాలు చేపట్టారు. వంతెన సమీపంలో ఇసుక తవ్వడం నిషేధం. అయినప్పటికీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మన్‌పహాడ్ రైతులు ఇసుక తరలింపును అడ్డుకున్నారు. రైతులు వాగులో బోర్లు వేసుకొని తమ పంట పొలాలకు నీరందిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాగులో లోతుగా తవ్వడం వల్ల నాలుగు వందల అడుగుల లోతుకు భూగర్భ జలాలు పడిపోయాయి.

అధికారులు ఏం చేయాలి

రెండుపడకగదుల ఇళ్లు, ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణానికి అవసరమైన ఇసుకను గోదావరి నది నుంచి తెప్పించి గుత్తేదారులకు అందజేయాలి. దేవరుప్పుల మండలంలోని వాగు నుంచి ఇసుక తీసుకెళ్లడం తప్పని సరి అయితే.. ఇసుక తవ్వకాల్లో యంత్రాలను వినియోగించకుండా చూడాలి. వాగు నీటిని ఒడిసిపట్టేందుకు చెక్‌డ్యాములను నిర్మించాలి.

గోదావరి నుంచి తెచ్చుకోవాలి

– గోలి పెద్ద ఉప్పల్‌రెడ్డి, రైతు, దేవరుప్పుల



నా పొలాలు వాగు పక్కనే ఉన్నాయి. ప్రభుత్వ భవనాల నిర్మాణానికి అవసరమైన ఇసుకను గోదావరి క్వారీ నుంచి తెప్పించాలి. కరవు ప్రాంతమైన దేవరుప్పుల మండలం నుంచి ఇసుకను తరలించొద్దు. ఇసుక తవ్వకాల్లో గుత్తేదారులు అక్రమాలకు పాల్పడుతున్నారు. పేదవాడు ఇల్లు కట్టుకునేందుకు ఇసుక ఇవ్వని అధికారులు గుత్తేదారులకు ఉదారంగా అనుమతులు ఇస్తున్నారు. రైతుల పొలాలకు సాగునీరందకుండా చేస్తున్నారు.

అనుమతులతోనే ఇసుక రవాణా

– గడ్డం నరేందర్‌రెడ్డి, ఎస్సై, దేవరుప్పుల



దేవరుప్పుల వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలించకుండా నిరంతరం నిఘా పెట్టాం. అధికారుల నుంచి అనుమతులు తెచ్చుకున్న గుత్తేదారులు మాత్రమే ఇసుక తీసుకువెళ్లేందుకు అనుమతి ఇస్తున్నాం. ప్రజలు వారిని అడ్డుకోవడం తగదు. సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

నిఘా పెడుతున్నాం

– వీరస్వామి, తహసీల్దార్, దేవరుప్పుల



ఇసుక తరలింపును పర్యవేక్షించేందుకు గ్రామ స్థాయి అధికారిని వాగు వద్ద ఉపనియామకం చేశాం. అనుమతి ఇచ్చిన దానికంటే అధికంగా ఇసుక తరలించకుండా నిఘా పెడుతున్నారు. అక్రమ రవాణాపై మాకు వెంటనే సమాచారమిచ్చేలా ఆదేశాలు జారీ చేసాం.

వినతులను త్వరితగతిన పరిష్కరించాలి: కలెక్టర్

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: ప్రజావాణిలో భాగంగా వచ్చిన వినతులను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ శ్రీదేవసేన అన్నారు. కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆమె పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తొందరగా వారి పనిని పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతూ కలెక్టరేట్ వరకు రావాల్సిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే సమస్య పరిష్కారమయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఎక్కువగా భూ తగాదాలు, పింఛన్లకు సంబంధించి వినతులు వస్తున్నాయని, వీటిపై ఆయా శాఖల అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి ఆయా శాఖల అధికారులకు పరిష్కారం కోసం పంపించారు. పట్టణానికి చెందిన ఆటో మెకానిక్స్ అసోసియేషన్ నాయకులు తమకు పట్టణంలో ఎక్కడైనా ప్రభుత్వ స్థలాన్ని కేటాయిస్తే ఒకేచోట మెకానిక్ దుకాణాలను ఏర్పాటు చేసుకుంటామని కోరగా పరిశీలించాల్సిందిగా ఆర్డీవోకు సూచించారు. ఇందిరమ్మ మూడో విడత కింద తమకు ఇళ్ల పట్టాలను ఇచ్చిన అధికారులు తమకు స్థలాన్ని ఇంతవరకు కేటాయించలేదని పలువురు మహిళలు విన్నవించుకోగా పరిశీలించి పరిష్కారమయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రజావాణిలో మొత్తం 82 దరఖాస్తులు రాగా పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. ప్రజావాణిలో జేసీ వనజా దేవి, డీఆర్డీవో జయచంద్రారెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.


వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీదేవసేన

'కేజీబీవీ ఉద్యోగులతో వెట్టిచాకిరి చేయిస్తున్న ప్రభుత్వం'

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న ప్రత్యేకాధికారులు, ఒప్పంద గురుకుల ఉపాధ్యాయులతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఎ.నర్సిరెడ్డి అన్నారు. కేజీబీవీల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సోమవారం నిర్వహించిన ధర్నాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనేక ఏళ్లుగా కేజీబీవీ ఉద్యోగులతో ప్రభుత్వం శక్తికి మించిన పని చేయించుకుంటూ కనీస వేతనాలను అందించకపోవడం దారుణమన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల మాదిరిగానే కేజీబీవీ ఉద్యోగులకూ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీల్లో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించి పదో పీఆర్సీ ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు. మహిళా ఉద్యోగులకు కనీస సెలవులు ఇవ్వకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కానుగంటి రంజిత్‌కుమార్ మాట్లాడుతూ కేజీబీవీ సిబ్బంది విధానం ప్రకారం వార్డెన్ పోస్టు ఉన్నప్పటికీ భర్తీ చేయకపోవడంతో ఉద్యోగులపై అదనపు భారం పడుతుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, పి.చంద్రశేఖర్‌రావు, శ్రీనివాస్, అశోక్, సుధీర్‌రెడ్డి, కృష్ణవేణి, స్వప్న, జీవనప్రియ, నవీన, రేణుక పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా చేసుకోవాలి

జనగామ టౌన్, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు సూచించారు. జిల్లాలో జరుగుతున్న గణేశ్ నవరాత్రోత్సవాలను ఆయన సోమవారం పరిశీలించారు. పట్టణానికి శివారున ఉన్న నెల్లుట్ల చెరువులో నిమజ్జనం కోసం జరిగే ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం స్థానిక డీసీపీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీదేవసేన, డీసీపీ వెంకన్నలతో కలిసి మాట్లాడుతూ గణేశ్ ఉత్సవాలను అన్ని వర్గాల ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. డీజే వంటి ధ్వని కాలుష్యం సృష్టించే వాటికి అనుమతి ఇవ్వలేదని పేర్కొన్నారు. మట్టి గణపతుల ఏర్పాటుకు పోలీసుశాఖ ఈసారి కమిషనరేట్ పరిధిలో అవగాహన కల్పించినట్లు చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల విగ్రహాలను ఏర్పాటు చేసే విధంగా మరింత చైతన్యం పొందాల్సిన అవసరం ఉందన్నారు. గణేశ్ ఉత్సవాలు ముగిసేవరకు పోలీసులతో గట్టి బందోబస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీలు పద్మనాభరెడ్డి, సంజీవరావు పాల్గొన్నారు.

చెరువును పరిశీలించిన కలెక్టర్

నెల్లుట్ల(లింగాలఘనపురం), న్యూస్‌టుడే: లింగాలఘనపురం మండలం నెల్లుట్లలోని చెరువును సోమవారం పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు, కలెక్టర్ శ్రీదేవసేన పరిశీలించారు. నెల్లుట్ల, పరిసర గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను నెల్లుట్ల చెరువులో నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం అధికారులు చెరువును పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకట్‌రెడ్డి, డీసీపీ వెంకన్న, ఏసీపీలు సంజీవరావు, పద్మనాభరెడ్డి ఉన్నారు.

తిరుమలగిరిలో టాస్క్‌ఫోర్స్ దాడులు

తిరుమలగిరి, న్యూస్‌టుడే: నల్గొండ జిల్లా తిరుమలగిరిలో సోమవారం వరంగల్ కమిషనరేట్ పరిధిలోని టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోదాలు నిర్వహించారు. సంతోష్ రైస్ ఇండస్ట్రీస్ యజమాని యిమ్మడి సోమనర్సయ్య ఇంట్లో జనగామ టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేశారు. గతంలో పలుమార్లు పీడీఎస్ బియ్యం విషయంలో కేసులు నమోదు కావడంతో తనిఖీలు చేసినట్లు తెలిసింది. మధ్యాహ్నం వరకు ఆస్తిపత్రాలు, నగదు, బంగారం వాటి వివరాలు సేకరించినట్లు తెలియవచ్చింది. సోదాలు పూర్తైన అనంతరం వెళ్తుండగా ఓ అధికారిని వివరాలు వెల్లడించాలని విలేకరులు కోరగా కేసు దర్యాప్తు జరుగుతుంది. పూర్తి వివరాలు కమిషనర్ వెల్లడించనున్నట్లు తెలిపారు. దాడులలో ఏసీపీలు శోభన్ కుమార్, మురళీధర్, సీఐ శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ధ్యేయం

జనగామ టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో విద్యుత్తు సంస్థల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారంలో నిరంతరం ముందుంటూ వారి సంక్షేమం కోసం ఐఎన్‌టీయూసీ 327 యూనియన్ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఇ.శ్రీధర్ అన్నారు. వచ్చే నెల సెప్టెంబర్ 8న జరగనున్న యూనియన్ ఎన్నికల సందర్భంగా జిల్లా కేంద్రంలో ఐఎన్‌టీయూసీ 327 యూనియన్ ఆధ్వర్యంలో పాత విద్యుత్తు ఉపకేంద్రం ఆవరణలో యూనియన్ పతాకాన్ని సోమవారం శ్రీధర్ ఆవిష్కరించారు. అనంతరం అక్కడి నుంచి ఆర్టీసీ చౌరస్తా మీదుగా యూనియన్ కార్యాలయం వరకు విద్యుత్తు ఉద్యోగులు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా నీలం ఐలేష్ అధ్యక్షతన నిర్వహించిన సభలో శ్రీధర్ మాట్లాడుతూ గతంలో ఐఎన్‌టీయూసీ 327 యూనియన్ నిర్వహించిన పోరాటాల ఫలితంగానే 20 మంది కార్మికులను క్రమబద్ధీకరించారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్‌పీడీసీఎల్ పరిధిలోని పాత ఐదు జిల్లాల్లో యూనియన్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, జి.రవీందర్‌రెడ్డి, సాంబయ్య, వీరాంజనేయులు, నరోత్తం రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మల్లేశం పాల్గొన్నారు.

ప్రవేశాల పెంపునకు కృషి చేయాలి

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఓపెన్ స్కూల్, ఓపెన్ ఇంటర్‌లో ప్రవేశాలు పెరిగేలా అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య అన్నారు. పట్టణంలోని మండల విద్యావనరుల కేంద్రంలో సోమవారం జిల్లాలోని ఆయా ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలతో ఏర్పాటు చేసిన ఒకరోజు అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మధ్యలో చదువు మానేసిన వారిని ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ప్రవేశాలు తీసుకునే దివ్యాంగులు వైద్యశాఖ నుంచి పొందిన ధ్రువీకరణ పత్రాన్ని డీఈవో కార్యాలయంలో సమర్పించి ప్రవేశ ఫీజులో రాయితీ పొందాలన్నారు. ఓపెన్ స్కూల్, ఓపెన్ ఇంటర్‌లో సెప్టెంబర్ 4లోగా దరఖాస్తులు చేసుకోవాలని అందుకు రూ.100 అపరాధ రుసుముతో పదో తరగతి వారికి, రూ.200 అపరాధ రుసుముతో ఇంటర్మీడియట్ వారికి సెప్టెంబర్ 14 వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఓపెన్ స్కూల్ సమన్వయకర్త మురాల శంకర్‌రావు, జిల్లా పరిశీలకురాలు కొప్పుల మాధవి, ఎంఈవో బద్రుద్దీన్, సమన్వయకర్తలు శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

'ఈనాడు' కథనానికి స్పందించిన జిల్లా పంచాయతీ అధికారి

నర్మెట్ట, న్యూస్‌టుడే: గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రమైన కాలనీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ అన్నారు. 'ఈనాడు' దినపత్రికలో ఆదివారం ప్రచురితమైన పారిశుద్ధ్యం పట్టదా? అనే కథనానికి స్పందించిన ఆయన సోమవారం గ్రామంలో పర్యటించి వారం రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచి గాలమ్మ, అధికారులు, గ్రామస్థులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వాటర్ ట్యాంకులకు ఇనుప వంతెన లేకపోవడంతో పరిశుభ్రం చేయడం లేదని, పలు కాలనీల్లో గేట్ వాల్వ్ మరమ్మతులో ఉండటంతో నీరులీకై బయటికి వచ్చి తిరిగి మురికి నీరు అందులోకే వెళ్తుందని వివరించారు. గ్రామస్థులంతా కలిసి స్వచ్ఛందంగా గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించేందుకు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించుకోవాలన్నారు. వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేస్తే గ్రామానికి రూ.2 లక్షల పారితోషిక బహుమతిని అందిస్తామని తెలిపారు.


టెంట్‌హౌస్ నిర్వహిస్తున్న మహిళ

గిరిజనాభివృద్ధికి ఊతం..!

- ఐటీడీఏ ఆధ్వర్యంలో పలు సంక్షేమ పథకాలు
- సద్వినియోగం చేసుకుంటే ఎందరికో స్వయం ఉపాధి

ఏటూరునాగారం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ ద్వారా గిరిజనుల అభివృద్ధికి వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. . ఐటీడీఏలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసే విభాగాలు, సంక్షేమ పథకాలను అమలు చేసే ఎన్నో విభాగాలున్నాయి. అందులో ప్రధానంగా ఆర్థిక స్వావలంబన విభాగం ప్రధానమైంది. ఈ పథకం ద్వారానే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గిరిజనులు ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో వ్యవసాయ రంగం, ఉద్యానవనాల పెంపకం, పట్టు పరిశ్రమ, చేపల పెంపకం, స్వయం ఉపాధికి చెందిన వివిధ రకాల పథకాలు అమలు చేస్తున్నారు.. చిన్న తరహా వ్యాపారాలు, రవాణా, చిన్న తరహా నీటి పారుదల విభాగానికి విద్యుదీకరణకు చెందిన పథకాలు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. సంక్షేమ పథకాలన్నింటిని ఆర్థిక స్వావలంబన పథకాలు(ఎకనామికల్ సపోర్ట్ స్కీం) విభాగం కింద అందిస్తోంది. ఇందులో భాగంగానే ఐటీడీఏ కార్యాలయంలో ఎకనామికల్ సపోర్ట్ స్కీం ప్రత్యేక విభాగంగా కొనసాగుతోంది. 2017-18 ఆర్థిక సంవత్సరానికి ఆయా పథకాల వివరాలిలా ఉన్నాయి.

వ్యవసాయ రంగంలో...



- వ్యవసాయ రంగానికి సంబంధించి మొత్తం 18 రకాల పథకాలు అందిస్తున్నారు. ఏటూరునాగారం ఐటీడీఏ నుంచి 2017-18 సంవత్సరానికి సంబంధించి ఆరు రకాల పథకాలు మాత్రమే అందిస్తున్నారు.
- ట్రాక్టర్ ట్రాలీతో కలిపి రూ.8 లక్షలతో అందిస్తారు. ఇందులో 60 శాతం రాయితీ కింద రూ.4.80 లక్షలు, రూ.3.20 లక్షలు బ్యాంకు రుణం కింద మంజూరు చేస్తారు.
- ట్రాక్టర్ రూ.5 లక్షలు ఇందులో రాయితీ రూ.3 లక్షలు, బ్యాంకు వాటాగా రూ.2 లక్షలు ఇస్తున్నారు.
- సోలార్ పంప్‌సెట్ ఏసీ మోటారు 5 హెచ్‌పీ రూ.5 లక్షలతో, ఇందులో రూ.3 లక్షల రాయితీ, రూ.2 లక్షలు బ్యాంకు రుణంగా మంజూరు చేస్తారు.
- రొటోవేటర్, కల్టివేటర్ రూ.1.50 లక్షలు ఇందులో 70 శాతం రాయితీ కింద రూ.1.05 లక్షలు, బ్యాంకు రుణం కింద రూ.45 వేలు ఇస్తారు.
- సబ్ మెర్సిబుల్ పంప్ రూ.65 వేలు కాగా ఇందులో రూ.52 వేలు రాయితీ, బ్యాంకు రుణంగా రూ.13 వేలు మంజూరు చేస్తారు.
- బోరు బావి సబ్‌మెర్సిబుల్ పంపుసెట్‌తో కలిపి రూ.1 లక్ష కాగా 80 శాతం రాయితీ కింద రూ.80 వేలు బ్యాంకు రుణంగా రూ.20 వేలు మంజూరు చేస్తారు.

చేపల పెంపకం..

- చేపల వ్యాపారం చేసుకునే వారికి ద్విచక్ర వాహనంతో కలిపి రూ.1 లక్ష కాగా ఇందులో రూ.80 వేలు రాయితీ కింద రూ.20 బ్యాంకు రుణం కింద మంజూరు చేస్తారు.

దరఖాస్తు చేసే విధానం

- ఐటీడీఏ ద్వారా అందించే పథకాలకు ఆగస్టు 15 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. దరఖాస్తు చేసేందుకు సెప్టెంబర్ 15 చివరి తేదీగా గడువు ఇచ్చారు. మండల పరిషత్ కార్యాలయానికి, మున్సిపాలిటీలైతే కమిషనర్ కార్యాలయాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. టీఎస్‌ఓబీఎంఎంఎస్. సీజీజీ. జీవోవీ. ఇన్ సైట్‌లోకి లాగిన్ అవ్వాలి. అందులో లబ్ధిదారుడి రిజిస్ట్రేషన్ ఆప్షన్‌లోకి వెళ్లాలి. అప్పుడు ఆధార్ నంబర్ అడుగుతుంది. ఆధార్ కార్డ్ నెంబర్ నమోదు చేయగానే దరఖాస్తు వస్తుంది. మీసేవ ద్వారా పొందిన కుల, నివాస, ఆదాయ ధ్రువపత్రాల నంబర్లు నమోదు చేయాలి.
- దరఖాస్తు దారుల వివరాలు మండల పరిషత్ కార్యాలయానికి ఆన్‌లైన్‌లో వెళతాయి. సంబంధిత దరఖాస్తు వివరాలు సేకరించి మండల స్థాయిలో లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను ఎంపీడీవోలు ఐటీడీఏ పీవోకు సమర్పిస్తారు. అధికారులు పరిశీలించిన అనంతరం యూనిట్లు కేటాయిస్తారు.

లబ్ధిదారులు ఎక్కడి నుంచైనా సంబంధిత వెబ్‌సైట్‌లోకి వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చు.

ఉద్యానవనాల పెంపకం..

ఉద్యానవనాల పెంపకం విభాగం ద్వారా కూరగాయల సాగు పథకాన్ని మాత్రమే అందిస్తున్నారు. రూ. లక్షతో యూనిట్‌ను అందిస్తుండగా అందులో రాయితీ వాటాగా రూ.80 వేలు, బ్యాంకు రుణం కింద రూ.20 వేలు మంజూరు చేస్తారు.


పశు సంవర్ధక శాఖ..

- పశు సంవర్ధక శాఖ ద్వారా అన్ని ఐటీడీఏల్లో తొమ్మిది రకాల పథకాలున్నాయి. ఏటూరునాగారం ఐటీడీఏలో 2017-18 ఆర్థిక సంవత్సరానికిగాను రెండు రకాల పథకాలు మాత్రమే ప్రస్తుతం అమల్లో ఉన్నాయి.
- పాడి గేదెలు ఒక జత రూ. లక్ష కాగా ఇందులో రూ.80 వేలు రాయితీ, రూ.20 వేలు బ్యాంకు రుణంగా మంజూరు చేస్తారు.
- గొర్ల పెంపకం యూనిట్(21 గొర్లతో ఒక యూనిట్ ఉంటుంది) రూ.1.25 లక్షలు ఇందులో రాయితీ 70 శాతం కింద రూ.88 వేలు, బ్యాంకు రుణం కింద రూ. 38 వేలు ఇస్తారు.



వీరంతా గ్రామీణ ప్రాంతానికి చెందిన యువతులు.. కుటుంబాల్లో పలు సమస్యలు ఎదురైనా కష్టపడి చదివారు... జీవితంలో ఏదో సాధించాలన్న లక్ష్యంతో వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల ఆశలు వమ్ము చేయకుండా జెన్‌కోలో ఉద్యోగాలు సాధించారు. కేటీపీపీలో ఈ ఏడాది 35 మంది యువతులు ఏఈఈ, ఏఈలుగా విధుల్లో చేరారు.. పురుషులతో సమానంగా ఉన్నత ఆలోచనలతో విధులు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకుంటున్నారు. వీరిలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వారే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. వారిలో కొందరితో 'న్యూస్‌టుడే' మాట్లాడింది. అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న మహిళా ఇంజినీర్ల అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.

–న్యూస్‌టుడే, చెల్పూరు (గణపురం)



వెలుగు దివ్వెలం..!

- విధుల్లో ఉన్నతాధికారుల ప్రశంసలు పొందుతున్న మహిళా ఇంజినీర్లు

మొదటి ప్రయత్నంలో ఉద్యోగం సాధించాను

- వాసింపల్లి జ్యోతి, కేటీపీపీ ఏఈ



మాది వరంగల్‌లోని శివనగర్, మానాన్న రైల్వే ఉద్యోగి, మా అమ్మ లక్ష్మి ప్రోత్సాహంతో వరంగల్‌లోనే బీటెక్, ఎంటెక్ పూర్తిచేశాను. మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించాను. నేను కేటీపీపీలో ఏఈగా టెక్నికల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నా. సీఈ మంగేశ్ కుమార్, మా అన్నయ్య ప్రోత్సాహంతో ఎన్నో మెలకువలు నేర్చుకున్నాను. మహిళలు కష్టపడితే సాధించలేనిది లేదు.

తల్లిదండ్రుల కలను సాకారం చేశాను

- చెలుమల్ల స్రవంతి, కేటీపీపీ ఏఈ



మాది రేగొండ మండలం భాగిర్థిపేట గ్రామం. తల్లిదండ్రులు రవి, రమ వ్యవసాయ పనులు చేసుకుంటూ చదివించారు. గురుకులంలో ఉంటూ కిట్స్‌లో ఇంజినీరింగ్ చేశాను. మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించాను. కేటీపీపీ ఉన్న సొంత జిల్లాలో ఉద్యోగం చేయడం నాఅదృష్టం. నాకు అప్పగించిన బాధ్యతను సమగ్రంగా నిర్వహిస్తున్నాను. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో చదివించారు. వారి కలను సాకారం చేశాను.

వ్యవసాయం చేస్తూ చదివించారు

- బేతి లావణ్య, కేటీపీపీ సివిల్ ఇంజినీర్



మాది గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామం. తల్లిదండ్రులు సమ్మిరెడ్డి, అరుణ వ్యవసాయం చేస్తూ చదివించారు. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి దాకా చదివాను. బీటెక్ హైదరాబాద్‌లో... ఎంటెక్ వరంగల్‌లో పూర్తిచేశాను. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో జెన్‌కోలో ఉద్యోగం సాధించాను. కేటీపీపీలో నాకు ఉద్యోగం రావడం ఆనందంగా ఉంది. సివిల్ విభాగంలో విధులు నిర్వహిస్తున్నాను.


ఎంతో సంతోషంగా ఉంది

- కుర్ర కల్యాణి, కేటీపీపీ ఏఈ



మాది మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని చింతపల్లి సగ్రామం. తల్లిదండ్రులు కుట్టు మిషన్ పని చేస్తూ ఎంతో కష్టపడి నన్ను చదివించారు. వారి కలను సాకారం చేశాను. బీటెక్ పూర్తిచేసి మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించాను. కేటీపీపీలో ఎలక్ట్రికల్ విభాగంలో విధులు నిర్వహిస్తున్నాను. మా గ్రామం నుంచి నేను ఇంజినీరుగా జెన్‌కోలో ఉద్యోగం చేయడం సంతోషంగా ఉంది.

అ'పూర్వ'సాయం


గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థులు

భీమదేవరపల్లి, న్యూస్‌టుడే: పుట్టిన పెరిగిన ఊరును.. చదువు నేర్పిన పాఠశాలను మరువలేదు.. పలు ఉద్యోగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు గ్రామానికి, చదువు నేర్పిన బడికి ఏదైనా చేయాలని భావించారు. అనుకున్నదే తడవుగా 1995లో స్పందన సేవా సంస్థ ఏర్పాటు చేసి చదువులో ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఉన్నత చదువులు చదివి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు చేయూతనివ్వాలనే ఆశయంతో స్పందన, ముల్కనూర్ గ్రాడ్యుయేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయం మంచి ఫలితాలను ఇస్తోంది. పూర్వ విద్యార్థుల చేయూతతో గ్రంథాలయంలో రూ.4 లక్షల విలువగల 2 వేల పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. పలు రకాల పుస్తకాలు నిరుద్యోగులకు ప్రయోజనాన్ని కలిగిస్తున్నాయి. ఆయా రంగాల్లో ప్రతిభ చాటిన వ్యక్తులతో నిరుద్యోగులకు ఉచిత శిక్షణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పూర్వవిద్యార్థుల చేయూతతో నిరుద్యోగులకు వరంగా మారిన వరంగల్ అర్బన్ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..

ప్రజా గ్రంథాలయం ఏర్పాటు..

- మండలంలోని ముల్కనూర్ బాలుర ఉన్నత పాఠశాలలో 1983-1984లో పదో తరగతి విద్యాభ్యాసం చేసి పలు ఉద్యోగాల్లో స్థిరపడిన పూర్వవిద్యార్థులు స్పందన సేవా ట్రస్టు ఏర్పాటు చేశారు. పాఠశాలలో 7 నుంచి 10 తరగతుల్లో అత్యధిక మార్కులు, ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు నగదు అందజేసి ప్రోత్సహించారు.


పూర్వ విద్యార్థులు నిర్మిస్తున్న ప్రజా గ్రంథాలయ భవనం

- 2015లో ముల్కనూర్ గ్రాడ్యుయేషన్, స్పందన ట్రస్ట్ సంయుక్తంగా ప్రజా గ్రంథాలయం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో డీఐజీగా పని చేస్తున్న శ్రీనివాసులు, కోడూరి సుగుణాకర్, కిషన్‌ప్రసాద్, సుద్దాల సంపత్, వంగ రవీందర్, పళ్లా ప్రమోద్‌రెడ్డి, గొల్లపల్లి లక్ష్మయ్య, ఎదులాపురం తిరుపతి, తాళ్ల వీరేశం, మధుసూదన్‌రెడ్డి, మూల రాము, సురేష్‌తోపాటు పలువురు విరాళాలు అందించారు. శ్రీనివాసులు స్పందించి రూ.3 లక్షలతో పోటీ పరీక్షల పుస్తకాలు అందించారు.
- స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో తాత్కాలికంగా ప్రజా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. గతేడాది కరీంనగర్ జిల్లా పాలనాధికారి నీతూప్రసాద్ ప్రజా గ్రంథాలయాన్ని సందర్శించి ఒక కంప్యూటర్, రూ.30 వేల గ్రూపు-1 పుస్తకాలు అందించారు. గ్రంథాలయంలో 2 వేల పుస్తకాలు, ఫర్నిచర్ అందుబాటులోకి వచ్చాయి. ప్రతి రోజూ 50 మందికి పైగా నిరుద్యోగులు గ్రంథాలయంలో పుస్తక పఠనం చేస్తుంటారు. ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతి రోజూ సాయంత్రం గంట పాటు గ్రంథాలయంలో పుస్తకాలు చదువుతున్నారు.
- పూర్వ విద్యార్థులతో కలిసి చదువుకున్న ప్రవాస భారతీయులు శ్రీనివాస్, చక్రధర్ ప్రవీణ్‌తోపాటు పలువురు ప్రజా గ్రంథాలయాన్ని సందర్శించి విరాళాలు అందజేశారు.
- పూర్వ విద్యార్థులు రూ.లక్ష జమ చేసి ప్రజా గ్రంథాలయ భవన నిర్మాణం చేపట్టారు. భూమి పూజకు వచ్చిన ఎమ్మెల్యే రూ.10 లక్షల నిధులు మంజూరు చేశారు. రూ.40 లక్షలతో నిర్మిస్తున్నారు.
- వ్యాయామంతో పాటు వివిధ కార్యక్రమాలకు భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి..

యువతను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు..

– శ్రీనివాసులు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ, పూర్వ విద్యార్థి



యువతను పుస్తక పఠనం వైపు మళ్లించాలనే లక్ష్యంగా ప్రజా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశాం. మా తండ్రి చలమయ్య జ్ఞాపకార్థం రూ.3 లక్షల పోటీ పరీక్షల పుస్తకాలు అందించాను. పుస్తక పఠనంతో పాటు పోటీ పరీక్షలను సన్నద్ధం చేసేందుకు ప్రతి మూడు నెలలకో కార్యక్రమం చేపడతాం. జీవితంలో ఒక పుస్తకం పూర్తిగా చదివిన ఆ వ్యక్తి మంచి మార్గాన పయనించే అవకాశముంది. రూ.5 లక్షల నిధులు డిపాజిట్ చేసి, డిజిటల్ గ్రంథాలయంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తాం.



ఊరికి ఉపకారులు

స్వగ్రామానికి ఉద్యోగుల చేయూత

కమలాపూర్, న్యూస్‌టుడే: ఎన్నో ఇచ్చి తమను ఉన్నతులుగా తీర్చిదిద్దిన జన్మభూమి కోసం కొంతైన చేయాలనే తపనతో వరంగల్ అర్బన్ జిల్లా కమలాపూర్ మండలం గూడూర్ గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగులు ఒక్కటయ్యారు. వృత్తి రీత్యా వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడినప్పటికీ జన్మభూమిని మరువకుండా ఉద్యోగుల సమ్మేళనంతో ఒక్కతాటిపైకి వచ్చి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రతినబూనారు. అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి అనేక మందికి ఆదర్శంగా నిలిచారు. గ్రామంలోని విద్యార్థులు విజ్ఞానం పెంపొందించుకొని ఉన్నతస్థాయికి చేరాలనే తపనతో కొంత నగదు జమ చేసి పుస్తకాలు, సామగ్రి కొనుగోలు చేశారు. నిరుపయోగంగా ఉన్న పాత పాఠశాల భవనం బాగు చేసి అందులో గ్రంథాలయం ఏర్పాటుచేశారు. నిర్వహణకు సొంత ఖర్చులతో గ్రంథపాలకుడిని నియమించారు. దాతల సహకారంతో ప్రతి రోజూ క్రమం తప్పకుండా నిర్వహించడంతో పాటు పోటీ పరీక్షలకు చదివే విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు కొనుగోలు చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే రూ.లక్షల విలువ చేసే పుస్తకాలు ఏర్పాటు చేసిన ఉద్యోగులు గ్రంథాలయం స్థాయి పెంచేందుకు ప్రతినిత్యం తపిస్తున్నారు. గ్రంథాలయంలో అన్ని దిన పత్రికలు, వార, మాస పత్రికలు, పలు రకాల గ్రంథాలు అందుబాటులో ఉంచారు. ప్రతిరోజు గ్రామస్థులు, విద్యార్థులు, యువకులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.


గ్రంథాలయంలో చదువుతున్న విద్యార్థులు

సేవా కార్యక్రమాలు విస్తరిస్తాం

– నన్నెబోయిన తిరుపతి, గ్రామ ఉద్యోగుల కమిటీ కన్వీనర్



ఎక్కడ ఉన్నా ఏ స్థాయికి చేరినా సొంత ఊరును మరచిపోవద్దనే తపన ఉన్న తోటి ఉద్యోగులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి గ్రామ ఉద్యోగుల కమిటీ ఏర్పాటు చేశాం. గ్రామానికి చెందిన అందరూ ఉద్యోగులను కమిటీలో భాగస్వాములను చేసి సేవా కార్యక్రమాలు ప్రారంభించాం. గ్రామంలో ఉన్నత చదువులు చదువుతున్న అనేక మంది పేద విద్యార్థులకు తగిన పుస్తకాలు అందుబాటులో లేక అవస్థలు పడుతున్నారు. గ్రామ విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే మంచి పుస్తకాలు అందించాలనే ఉద్దేశంతో గ్రంథాలయం ఏర్పాటు చేశాం. అందరి సహకారంతో గ్రంథాలయం మరింత అభివృద్ధి చేసి చక్కగా నిర్వహించేందుకు కృషి చేయడంతోపాటు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తరించేందుకు ప్రయత్నం చేస్తాం.

సాంకేతిక సృజనోత్సవానికి సన్నద్ధం

నిట్‌క్యాంపస్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరిలోను ఏదో ఒక రూపంలో ఏదో ఒక కళాత్మక అంశం దాగి ఉంటుంది. దానిని వెలికి తీసేందుకు అనేక వేదికలు ఆసరాగా నిలుస్తాయి. సాంకేతిక సృజన చాటుకోవడానికి ఇంజినీరింగ్‌లో అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. ఇంజినీరింగ్ డిగ్రీ అనేది సాధారణ డిగ్రీకి కాస్త విభిన్నంగా ఉంటుంది. అందుకే టెక్నోక్రాట్లు తాము పుస్తకాల్లో చదువుకొని, ల్యాబొరేటరీలో ప్రయోగాలు చేసి వాటిని చిన్న ప్రాజెక్టులతో అంకురాలను ఆవిష్కరించేందుకు వరంగల్ ఎన్ఐటీ కేంద్రంగా డిజైన్ చేసుకున్న సాంకేతిక సృజనోత్సవమే టెక్నోజియాన్. నిట్‌లో చదువుకునే ప్రతి విద్యార్థికి టెక్నోజియాన్ అనేది ఒక పెద్ద పండుగ. దీనికోసం ఏడాది నుంచి ఎంతో కష్టపడి పలురకాల ఈవెంట్లు తయారు చేసుకొని వాటిలో పాల్గొని బహుమతులు సాధించడం ఒక క్రేజ్‌గా ఫీలవుతారు. ప్రతి ఏటా ఒక థీంను ఎంపిక చేసుకొని దానిని స్ఫూర్తిగా తీసుకొని ఈవెంట్లు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఫెస్ట్ దక్షిణ భారతదేశంలో ఐఐటీ చెన్నై నిర్వహించే శాస్త్ర ఈవెంట్ అనంతరం అతిపెద్ద రెండో సాంకేతిక పండుగ రికార్డు నమోదు చేసుకొంది. ఈ ఏడాది ఆల్కెమీ(ఇనుము నుంచి బంగారాన్ని తీయడం) అనే థీం ఎంపిక చేసుకొని ఈవెంట్లు నిర్వహించనున్నారు. అక్టోబర్ 27, 28, 29 తేదీల్లో టెక్నోజియాన్-17 ఫెస్ట్ ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.

వసంతోత్సవం నుంచి టెక్నోజియాన్ దాకా..

ఒకప్పటి ప్రాంతీయ ఇంజినీరింగ్ కళాశాల(ఆర్ఈసీ)లో విద్యార్థులు ప్రతి ఏడాది కళాశాల వార్షికోత్సవం తరహాలోనే వసంతోత్సవం(స్ప్రింగ్‌స్ప్రి) నిర్వహించి పలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రతిభను చాటుకునేవారు. దీనికి కాస్త భిన్నంగా ఆలోచించిన ఆర్ఈసీ విద్యార్థులు 1991 నుంచి వసంతోత్సవానికి బదులుగా సాంకేతిక ఉత్సవం నిర్వహించారు. అలా ఒక ఏడాది వసంతోత్సవం మరొక ఏడాది సాంకేతిక ఉత్సవం నిర్వహిస్తూ వచ్చారు. 2008 నుంచి సాంకేతిక ఉత్సవానికి టెక్నోజియాన్ పేరు పెట్టారు. టెక్నోజియాన్ అనే పదం టెక్నో, జియాన్ అనే రెండు ఆంగ్ల పదాల కలయికతో ఏర్పడింది. టెక్నోజియాన్ అంటే సాంకేతికత ఉట్టిపడే ప్రదేశం అని అర్థం. దీనిలో భాగంగానే పలు ఈవెంట్లు, ఎగ్జిబిషన్లు, కార్యశాలలు, స్పాట్ లైట్‌షోలు అతిథి ఉపన్యాసాలు తదితర విభిన్నమైన కార్యక్రమాలు నిర్వహించడం ఫెస్ట్ ప్రధాన ఉద్దేశం.



థీం ఎంపిక ఇలా..

ఏటా టెక్నోజియాన్ థీం ముగియగానే మరుసటి రోజు నుంచే వచ్చే ఏడాది ఫెస్ట్ నిర్వహణ కోసం కసరత్తు ప్రారంభిస్తారు. విద్యార్థి క్లబ్‌లలో ఉండే విద్యార్థుల నుంచి ఆలోచనలు స్వీకరించి వారికి వాటిలో ఉత్తమ ఆలోచనలు స్వీకరించి వాటిపై పలుమార్లు చర్చిస్తారు. ఇందులో విద్యార్థి వ్యవహారాల విభాగం డీన్, ఫెస్ట్ ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జి, వివిధ క్లబ్‌లకు ఇన్‌ఛార్జులుగా వ్యవహరించే అధ్యాపకులు విద్యార్థుల ఆలోచనలపై చర్చిస్తారు. అనంతరం ఒక మంచి అంశాన్ని తీసుకొని థీంను ఎంపిక చేస్తారు. ఇలా థీం ఎంపిక చేసుకొని దానిని స్ఫూర్తిగా తీసుకొని పలు రకాల ఈవెంట్లు ఫెస్ట్‌లో రూపొందిస్తున్నారు. ఈ ఏడాది 'ఆల్కెమీ' థీంను ఎంపిక చేశారు.

విద్యార్థులే స్వీయ సమన్వయకర్తలుగా..

దక్షిణ భారతదేశం నుంచి వివిధ రాష్ట్రాల్లోని ప్రముఖ విద్యాసంస్థల నుంచి టెక్నోక్రాట్లు వివిధ ఈవెంట్‌లో పాల్గొని తమ సృజనాత్మకతను చాటుకునేందుకు టెక్నోజియాన్ ఫెస్ట్ వేదికగా నిలుస్తుంది. సుమారు పదివేల మందికి పైగా విద్యార్థులు మూడురోజుల పాటు క్యాంపస్‌లో వివిధ ఈవెంట్లలో పాల్గొంటారు. ఈవెంట్‌ను పూర్తిగా విద్యార్థులే సమన్వయకర్తలుగా ఉంటారు. ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జులు సలహాలు తీసుకొని విద్యార్థులే కార్యక్రమాలను రూపొందించుకొని అమలు చేస్తారు. ఫెస్ట్ నిర్వహణకుగాను విద్యార్థి సమన్వయకుడు(కోఆర్డినేటర్)తో పాటు 30 మంది విద్యార్థులు కోర్ టీంగా ఏర్పడి ఫెస్ట్‌ను నిర్వహించేందుకు వ్యూహరచన చేస్తారు. ఫెస్ట్ నిర్వహణలో సబ్‌కోర్, వర్క్ ఫోర్స్ సభ్యులుగా విద్యార్థులను ఎంపిక చేసుకొని సుమారు 600 మంది విద్యార్థులు ఒక టీంగా ఏర్పడి కనీసం ఆరు నెలల ముందు నుంచి ఫెస్ట్ నిర్వహణకు ప్రణాళికలు రూపొందిస్తారు. ఇందుకుగాను నిట్‌లో ఉండే విద్యార్థి క్లబ్‌లలో ఉండే సభ్యులు కీలకపాత్ర పోషిస్తారు. ఫెస్ట్ నిర్వహణకు వెబ్‌సైట్ డిజైన్, అతిథుల ఆహ్వానం, ప్రోనైట్, స్పాట్‌లైట్ ఇలా అంశం ఏదైనా వాటిని నిర్ణయించేది మాత్రం విద్యార్థులే.

ఇప్పటిదాకా టెక్నోజియాన్‌లో ఎంపిక చేసిన థీంలు..

సంవత్సరం	2010	2011	2012	2013	2014	2015	2016	2017
థీం పేరు	గో గ్రీన్	ఎథికల్ ఇన్నోవేషన్	గాంధియన్ ఇంజినీరింగ్	క్రియేటివ్, కంక్వీర్, కన్విన్	డిజిటల్ ఇండియా	ప్రిమిటివ్ ఇంజినీరింగ్	క్రోనోస్	ఆల్కెమీ (ఇనుము నుంచి బంగారం తీయడం)

2016లో అత్యాచారం కేసులు : 23	వేధింపుల కేసులు (నిర్భయ) : 44	2017 జులై వరకు అత్యాచారం కేసులు : 16	వేధింపుల కేసులు (నిర్భయ) : 96

మహిళల భద్రత నామమాత్రమేనా..?



☛ పెరిగిన వేధింపుల కేసులు

☛ కౌన్సెలింగ్‌కు పరిమితమవుతున్న షీ బృందం

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: మహిళల భద్రత కోసం పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంది. అందులో భాగంగానే షీ బృందాన్ని ఏర్పాటు చేసింది. మహిళల వేధింపులను అడ్డుకోవడం దీని ప్రధాన లక్ష్యం. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వారిని గుర్తించి వారికి మొదటిసారి కౌన్సెలింగ్ చేస్తున్నారు. రెండోసారి వేధించడం చేస్తే నిర్భయ చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నారు. మొదటిసారి దొరికిన వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ చేస్తున్నారు. సానుభూతి (పెట్టీ) కేసు నమోదు చేస్తున్నారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడిన వారి వివరాలను కూడా తీసుకుంటున్నారు. షీ బృందం వద్ద వారికి సంబంధించిన పూర్తి డేటా ఉంటుంది. పోలీసులు పలు చర్యలు తీసుకుంటున్నప్పటికీ వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో అత్యాచారాలు, నిర్భయ కేసుల సంఖ్య పెరుగుతూనే ఉంది. గతేడాదితో పోల్చితే ఈసారి కొంచెం పెరిగాయి. షీ బృందాలు ఉన్నా కేసుల సంఖ్య పెరగడం ఆందోళన కలిగించే విషయం. గతంలో షీ బృందాలకు పట్టుబడిన కేసులలో నిందితుల వివరాలను సైతం బయట పెట్టేవారు. కానీ ప్రస్తుతం సంఖ్యను మాత్రమే వెల్లడిస్తున్నారు.

కేసులు నమోదు చేస్తున్నా..

వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో షీ బృందాలు ఏసీపీ ఆధ్వర్యంలో పని చేస్తున్నాయి. ఎస్సైతోపాటు కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు బృందంలో ఉన్నారు. రద్దీగా ఉండే ప్రాంతాలు, మహిళా కళాశాలలు సమీపంలో మఫ్టీలో ఉంటారు. ఎవరైనా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వారి తల్లిదండ్రులకు సమాచారం ఇస్తున్నారు. వారిని ప్రతి వారం సీసీఎస్ పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ చేసి పంపిస్తున్నారు. ఇటీవల పలు ప్రాంతాలలో ఈవ్‌టీజింగ్ చేస్తున్న యువకులను షీ బృందాలు పట్టుకొని కేసులు నమోదు చేశారు. అయినా ఆశించిన ఫలితాలు రావడం లేదు. ఈవ్‌టీజింగ్ చేస్తూ పట్టుబడిన వారికి కౌన్సెలింగ్‌తోపాటు కొంత మొత్తం జరిమానా విధించడం చేస్తే కొంత మేరకు ఈవ్‌టీజింగ్ తగ్గే అవకాశాలున్నాయి.

నేరుగా ఫిర్యాదులు..

గతంలో పోలీసు స్టేషన్‌కు మహిళలు వెళ్లి ఫిర్యాదు చేయాలంటే భయపడేవారు. పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తున్నారు. దీంతో గతంలో కంటే పోలీసుస్టేషన్లను ఆశ్రయించే బాధితుల సంఖ్య పెరిగింది. నేడు పలు కేసుల్లో మహిళలు పోలీసుస్టేషన్‌కు వచ్చి సమస్యలపై ధైర్యంగా ఫిర్యాదు చేస్తున్నారు. మహిళలు ఫిర్యాదు చేసిన తర్వాత ప్రాథమికంగా విచారణ చేసిన పోలీసులు వెంటనే ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను పరిగణనలోకి తీసుకొని కేసులు నమోదు చేయడంతో మహిళలపై వేధింపులు, అత్యాచారం కేసుల సంఖ్య పెరిగిందని పోలీసు అధికారులు చెబుతున్నారు. కేసులు నమోదు చేసిన దాంట్లో చాలా వరకు షీ బృందాలను ఆశ్రయించకుండా వచ్చినవి ఉన్నాయన్నారు. ఫిర్యాదు వచ్చింది కాబట్టి.. కేసులు నమోదు చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని పలువురు అధికారులు అంటున్నారు.

షీ బృందాలకు ఫిర్యాదు చేస్తే..

వేధింపులపై నేరుగా బాధితులు షీ బృందాలకు ఫిర్యాదు చేయొచ్చు. వారి వివరాలను గోప్యంగా ఉంచుతారు. నిఘా వేసి ఈవ్‌టీజింగ్ చేసే వారిని పట్టుకుంటారు. చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటారు. కానీ చాలామందికి తెలియక సంబంధిత పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసులు నమోదవుతున్నాయి. మహిళలు, విద్యార్థినులు ఎక్కడైన ఈవ్‌టీజింగ్, వేధింపులకు గురైతే షీ బృందానికి వాట్సాప్ లేదా షీ బృందం ఏసీపీకి ఫోన్ ద్వారా సమాచారమిచ్చే అవకాశముంది. ఇలాంటి విషయాలపై షీ బృందం పలు మహిళా కళాశాలలో సదస్సులు నిర్వహించి అవగాహన కల్పిస్తూనే ఉంది. కానీ పోలీసులు అనుకున్న మేరకు ఫలితాలు రావడం లేదు. షీ బృందాలు పకడ్బందీగా భద్రత చర్యలు చేపడితే బాధితులు పోలీసుస్టేషన్ల వరకు వెళ్లరు. షీ బృందాలు ఉన్నా కేసులు పెరగడంపై ఆందోళన వ్యక్తం అవుతుంది.



నిందితులకు కౌన్సెలింగ్ చేస్తున్న షీ బృందం ఏసీపీ పూజ (పాతచిత్రం)



ఉరి వేసుకొని వృద్ధుడి ఆత్మహత్య



వృద్ధుడి మృతదేహం

నేరడ(కురవి), న్యూస్‌టుడే: మానసిక ఇబ్బందులు తట్టుకోలేక ఓ వృద్ధుడు ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం నేరడలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం నర్సింహులపేట మండలం జయపురానికి చెందిన సింగం వెంకటయ్య(70) కొన్నేళ్లుగా సూరత్‌లో ఉన్నారు. రెండేళ్ల క్రితం జయపురంలో ఉన్న గృహాన్ని విక్రయించిన నాటి నుంచి నేరడ సమీపంలోని క్రాస్ రోడ్డు వద్ద యాచిస్తూ జీవనం సాగిస్తున్నాడు. భార్య సావిత్రి కుమార్తె శ్రీలత వద్ద నేరడలో ఉంటుంది. దీంతో మానసికంగా ఇబ్బంది పడుతున్న ఈయన క్రాస్ రోడ్డు వద్ద ఆలేటి ఎల్లయ్య ఇంట్లోని వరండాలో రేకుల కింద వాసానికి తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

అనుమానాస్పదంగా మారిన మృతి...?

జయపురం గ్రామానికి చెందిన వృద్ధుడు వెంకటయ్య ఉరేసుకుని మృతి చెందడం పలు అనుమానాలకు తావిస్తోంది. కొన్ని మాసాలుగా నేరడ క్రాస్ రోడ్డు ప్రాంతంలో తిరుగుతూ ఆలేటి ఎల్లయ్య ఇంట్లోనే భోజనం చేస్తూ గడుపుతున్నాడు. ఇంట్లో ఎల్లయ్య కుటుంబ సభ్యులు లేని సమయంలో కిందకు ఉన్న రేకులవాసానికి వృద్ధుడి మృతదేహం భూమిపై నిలిచినట్లుగా కన్పిస్తోంది. వృద్ధుడి వద్ద ఆలేటి ఎల్లయ్య అప్పుగా రూ.4500 తీసుకున్నట్లు సమాచారం. రెండు రోజుల క్రితం రూ.1000 చెల్లించి మిగిలిన డబ్బు నాలుగు రోజుల్లో ఇస్తానని చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. ఇంట్లో కుటుంబ సభ్యులు చేరదీయడం లేదు. అప్పుగా ఇచ్చిన డబ్బులు తిరిగివ్వక పోవడంతో మానసికంగా ఇబ్బంది తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు తీవ్రగాయాలు

ధర్మారం(గీసుకొండ), న్యూస్‌టుడే: వరంగల్- నర్సంపేట ప్రధాన రహదారిలోని ధర్మారంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. గీసుకొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంగా పని చేస్తున్న రమ తన భర్త ధీరజ్‌తో కలిసి సోమవారం మోటార్ సైకిల్‌పై వరంగల్‌కు వెళుతోంది. వరంగల్ నుంచి నర్సంపేట వైపు వెళ్తున్న ట్రాక్టర్ ధర్మారం సమీపంలో వీరు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్‌ను ఢీకొనడంతో వీరికి తీవ్రంగా గాయాలు అయ్యాయి.

పేకాట శిబిరంపై రక్షక భటుల దాడి

ముల్కలపల్లి(డోర్నకల్), న్యూస్‌టుడే: ముల్కలపల్లిలో రక్షక భటులు ఆదివారం రాత్రి పేకాట శిబిరంపై దాడి నిర్వహించారు. డోర్నకల్ రక్షణ వలయాధికారి రాజయ్య కథనం ప్రకారం...ముందస్తు సమాచారం మేరకు గ్రామ శివారులోని ఓ టేకుల వనంలో తనిఖీలు జరపగా అక్కడ పేకాట ఆడుతున్న సామ్రాజ్, రాము, మాణిక్యం, బాబు, శ్రీను, లక్ష్మీపతి అనే ఆరుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వీరు ఖమ్మం జిల్లాకు చెందిన వారు. పేక ముక్కలతో పాటు రూ.లక్ష నాలుగు వేల స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సబ్ జైలును తనిఖీ చేసిన డీజీ

పరకాల, న్యూస్‌టుడే: పరకాల సబ్‌జైలును సోమవారం రాత్రి జైళ్లశాఖ డీజీ వీకే.సింగ్ తనిఖీ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పర్యటించిన ఆయన తిరిగి వెళ్తూ స్థానిక సబ్‌జైలుకు వచ్చారు. భద్రతా చర్యలను స్వయంగా చూసి జైలులో ఉన్న రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు. కార్యక్రమంలో జైళ్ల శాఖ వరంగల్ రేంజ్ డీఐజీ కేశవనాయుడు, వరంగల్ సెంట్రల్, పరకాల జైలు సూపరింటెండెంట్ ఎం.సంపత్, ఎస్.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



సంఘటనా స్థలంలో పూలమ్మ మృతదేహం

జకారం(ములుగు రూరల్), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన జాకారం సమీపంలో సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మంగపేట మండలం నిమ్మగూడెం గ్రామానికి చెందిన 11 మంది టాటా ఏస్ వాహనంలో నెక్కొండ మండలం ఖానాపురానికి ములుగు మీదుగా వెళ్తున్నారు. జకారాం సమీపంలో హన్మకొండ నుంచి వస్తున్న ఆటో ఢీ కొట్టింది. దీంతో టాటా ఏస్ వాహనం అదుపుతప్పి పక్కనే పొలాలోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో నిమ్మగూడెం గ్రామానికి చెందిన పోలవేని పూలమ్మ(70) అనే వృద్ధురాలి తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ములుగు ఎస్సై ఓదెల వెంకటేష్ సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ములుగు సివిల్ ఆస్పత్రికి తరలించారు. స్వల్ప గాయాలైన మరో 10మందిని సైతం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన ఆటో డ్రైవర్ పరారీలో ఉన్నాడు.

పాలు మీదపడి.. బాలుడికి తీవ్ర గాయాలు



గాయపడిన బాలుడు ప్రణీత్‌తేజ్

☛ త్రుటిలో ప్రాణాలతో బయటపడ్డ చిన్నారి

☛ అంగన్‌వాడీ కేంద్రంలో ఘటన

దంతాలపల్లి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రంలో ప్రమాదవశాత్తూ పాలు మీద పడడంతో ఓ బాలుడు తీవ్ర గాయాలపాలైన సంఘటన దంతాలపల్లిలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, సిబ్బంది కథనం ప్రకారం...దంతాలపల్లి కేంద్ర ప్రాథమిక పాఠశాల భవనంలో రెండు, నాలుగోఅంగన్‌వాడీ కేంద్రాల్ని నిర్వహిస్తున్నారు. గ్రామానికి చెందిన సోమారపు సైదులు- విజయ దంపతుల కుమారుడు సోమారపు ప్రణిత్‌తేజ్ రెండో కేంద్రంలో చదువుతున్నాడు. ఉదయం తమ పిల్లవాడిని ఆయాకు అప్పగించిన అనంతరం తల్లిదండ్రులు వారి పనులకు వెళ్లారు. ఈ కేంద్రం పరిధిలో ఉన్న 15 మంది పిల్లలకు గాను ఉదయం ప్రణిత్‌తేజ్‌తో పాటు మరో చిన్నారి వచ్చారు. భవనంలో రెండే గదులు ఉండడంతో ఓ గదిలో సామగ్రి నిల్వ చేయగా మరో గదిని వంటలు చేయడానికి వినియోగిస్తున్నారు. నాలుగో కేంద్రం టీచర్ పాఠశాలలోని విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేస్తుండగా రెండో కేంద్రం టీచర్ సోమారపు విజయ గదిలోనే కూర్చొని రికార్డులు రాస్తోంది. ఆయా తులసి ఆరుబయట పప్పు కడుగుతోంది. కేంద్రానికి వచ్చే చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు పంపిణీ చేసేందుకు 3 లీటర్ల పాలను కాగబెట్టారు. కాచిన పాలను చల్లార్చేందుకు పొయ్యి పైనుంచి దింపి పక్కనే పెట్టిన అనంతరం వారు వారి పనుల్లో నిమగ్నమయ్యారు. ఇదే సమయంలో ప్రణిత్‌తేజ్‌తో పాటు మరో చిన్నారి గదిలోనే ఆడుకుంటున్నారు. ఈ క్రమంలో చిన్నారులిద్దరూ సరదాగా ఆడుకుంటూ ఒకరినొకరు నెట్టుకోవడంతో ప్రమాదవశాత్తూ ప్రణిత్‌తేజ్ పక్కనే ఉన్న పాలగిన్నెపై పడ్డాడు. దీంతో సలసల మరుగుతున్న పాలు ఒక్కసారిగా బాలుడి శరీరంపై పడడంతో ఎడమకాలు నుంచి వీపుభాగం వరకు పూర్తిగా కమిలిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడిన బాలుడిని అంగన్‌వాడీ సిబ్బంది హుటాహుటిన వైద్య చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం బాలుణ్ని వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.



ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారి స్వర్ణలతలెనీనా

విధుల నుంచి టీచర్, ఆయా తొలగింపు

రెండో అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా మహిళా, శిశుసంక్షేమశాఖ అధికారి స్వర్ణలతలెనీనా సోమవారం తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో బాలుడి ప్రమాదం తీరుపై విచారణ నిర్వహించారు. బాలుడు ప్రమాదానికి గురైన ప్రదేశాన్ని పరిశీలించి, సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ సిబ్బంది వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు విషయాన్ని చరవాణి ద్వారా జిల్లా కలెక్టర్ ప్రీతి మీన, రాష్ట్ర మహిళా,శిశుసంక్షేమశాఖ డైరెక్టర్ విజయచంద్రభోయి దృష్టికి తీసుకెళ్లారు. సిబ్బందిపై చర్యలు తీసుకోవాలంటూ ఆదేశించారు. పూర్తి విచారణ చేసి నివేదిక అందించాలని ఇన్‌ఛార్జి సీడీపీవో శిరీషను ఆదేశించారు. స్వర్ణలత లెనినా విలేకరులతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశానుసారం విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అంగన్‌వాడీ టీచర్ విజయ, ఆయా లక్ష్మిని విధుల నుంచి తొలగిస్తున్నట్లు వెల్లడించారు.

● నన్నయ్య పద్మమొక్కటి నాల్కమీద ఉన్నచాలు
అన్ని విద్యలొకసారి ఆకళించినట్లవును
తిక్కన పద్మమొక్కటి చక్కగా చదివిన చాలు
తెలుగుజాతి నుడికారము తెలిసికొన్నయట్టవును

....దాశరథి

● తెలుగు బిడ్డవయుండి తెలుగు రాదనుచు
సిగ్గులేక ఇంక చెప్పటెందుకురా
దేశ భాషలందు తెలుగు లెస్సయటంచు
తెలుగు బిడ్డా ఎప్పుడు తెలుసుకుందువురా
అన్యభాషలు నేర్చి ఆంధ్రమ్ము రాదంచు
సకిలించి ఆంధ్రుడా చావవెందుకురా?


....కాళోజీ నారాయణరావు

● దేశభక్తి అంటే మా దృష్టిలో
భాష మీద అభిమానమే

....గిడుగు రామ్మూర్తి

● పరభాషా మాధ్యమంలో బోధన
సోపానాల్లేని సౌధం వంటిది

....రవీంద్రనాథ్ ఠాగూర్



తెలుగింటి జన పదాల భాష

అమ్మ పొత్తిళ్లలో
ఉయ్యాల పాటలో
గోరు ముద్దలు తినే వేళలో
మంకు పట్టి ఏడ్చిన వేళలో
అమ్మ పలికిన మాటలో
అమ్మ పాడిన పాటలో
తొలి పలుకు అమ్మ యని
శిశువు పిలిచిన పిలుపులో
కవుల కలాల్లో
గాయకుల గళాల్లో
చందస్సు ఉషస్సులో
ఇంద్రధనసు
ఊయల పల్లకిలో
తేనె లొలుకు
తియ్యదనంలో
పాల నురుగుల
తేటదనంలో
పద్యపాదాల్లో
పండిత పామరుల్లో
జానపదుల గజ్జెల
సవ్వడిలో
తెలుగువారి మస్తి
ష్కంలో
కదలాడిన భాష
తెలుగింటి
జన పదాల
భాష
మన తెలుగు
భాష
మన మాతృ భాష



రచన: కొంపెల్లి రామయ్య,
కవి (మన్నెగూడెం)
సేకరణ: (న్యూస్‌టుడే-డోర్నకల్)

తెలుగు

(డోర్నకల్‌- న్యూస్‌టుడే)

ఆకాశమంత వెలుగు

నేడు తెలుగుభాష దినోత్సవం

మనిషికి నీరు, గాలి ఎంత ముఖ్యమో...భాషా అంతే అవసరం. మాతృ భాషను కాపాడుకోవడానికి ఎందరో మహనీయులు కృషి చేశారు. వారిలో గిడుగు రామ్మూర్తి పంతులు ఒకరు. వ్యవహారిక భాషోద్యమ పితామహుడిగా గుర్తింపు పొందారు. ఆయన జయంతిని నేడు మాతృభాష దినోత్సవంగా చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. భాష అనేది అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందనే విషయం కాదనలేనిది. వ్యక్తుల మధ్య సంబంధ బాంధవ్యాలు నెరపటానికే కాదు...మానవ మనుగడకే అది అత్యంత కీలకమైంది. ప్రపంచీకరణ తర్వాత పుట్టు కొచ్చిన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆంగ్లం తప్పనిసరి అయిందిప్పుడు. ఈ మోజులో ఉగ్గు పాల భాష అయిన తెలుగు.. పాఠ్యాంశాల బోధనలో కొద్దిగా వెనకపట్టు పట్టింది. మహోన్నతమైన మన తెలుగు వెలిగేలా ఎందరో మహానుభావులు ఇప్పటికీ కృషి చేస్తూనే ఉన్నారు. వారందరికీ ఈ తరుణాన ధన్యవాదాలు తెలుపుకోవాల్సిన బాధ్యత మనం దరిపైనా ఉంది. ఆంగ్లం మోజులో పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తిద్దాం. తల్లిదండ్రుల వైఖరిలో మార్పునకు బీజం వేద్దాం. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

దశ సూత్రాలు పాటిద్దాం

తేనెలొలికే తీయ దనం...అమ్మ ప్రేమలోని అనురాగం...తెలుగు భాషలోని మాధుర్యం...ఆస్వాదించినప్పుడు కలిగే అనుభూతిని మాటల్లో వర్ణించలేం. తరతరాలుగా తెలుగు వారికి మూల ధనంగా వస్తున్న ఆస్తి అమ్మ భాష తెలుగు. భాష సమాజపు ఉమ్మడి సొత్తు. జాతి అస్తిత్వానికి మూలం. భాష జారిపోతే జాతి, సంస్కృతి మట్టిలో కలిసిపోతాయి. బిడ్డ శరీర పోషణకు తల్లిపాలు ఎంత అవసరమో మనో వికాసానికి మాతృభాషా అంతే ముఖ్యం. ఇంతటి ప్రాధాన్యం కలిగిన తెలుగుని నేటి తరం నిర్లక్ష్యం చేస్తోంది. దీని ప్రభావం ఇప్పుడు మన కళ్లెదుట ప్రస్ఫుటమవుతోంది. ప్రభుత్వ ఉత్తర్వులు, న్యాయ పరిపాలనా వ్యవస్థల్లో తెలుగు అమలుపై ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నా అమలు తీరుపై పెద్దగా దృష్టి సారించడం లేదు. ఇక తల్లిదండ్రుల విషయానికొస్తే తమ పిల్లలు ఆంగ్లంలో మాట్లాడటం చూసి మురిసిపోతున్నారే తప్ప తెలుగుదనం కనుమరుగవుతుందనే విషయాన్ని పసిగట్టలేకపోతున్నారు. మన మాతృభాష మృతభాషగా మిగిలిపోకూడదనుకుంటే తీసుకోవాల్సిన చర్యల గురించి భాషోద్యమ ప్రియుల దశ సూత్రాలివి

1 అన్ని శాఖల్లోనూ ప్రాథమిక దశలో ఉత్తర, ప్రత్యుత్తరాలు, ఉత్తర్వులు, ప్రకటనలు, బోర్డులు తెలుగులోనే తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

2 తమిళనాడు, కేరళ, కర్ణాటక తదితర పొరుగు రాష్ట్రాల్లో వారి మాతృభాషలకు విద్యాలయాల్లో ఇస్తున్న ప్రాధాన్యాన్ని గుర్తించి తెలంగాణలోనూ వాటిని అమలు పరచాలి

3 ఉన్నత పాఠశాల స్థాయి వరకూ కచ్చితంగా తెలుగు మాధ్యమంలోనే చదవాలనే నిబంధన నిర్బంధంగా అమల్లోకి తీసుకుని రావాలి.

4 ప్రాథమిక స్థాయి నుంచి డిగ్రీ వరకు విద్యాలయాల్లో తెలుగు పండిత, అధ్యాపక పోస్టులను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలి. కార్పొరేట్ కళాశాలల్లోనూ ఈ పోస్టులు తప్పనిసరి చేయాల్సిన అవసరం ఉంది.

5 ఇంటర్ స్థాయిలో మార్కుల సాధనలో భాగంగా రెండో భాష కింద తెలుగుకు బదులు ఇతర భాషలను తీసుకునే వెసులుబాటును తొలగించాలి. వారికీ తెలుగు పాఠ్యాంశం తప్పనిసరి చేయాలి

6 డిగ్రీలో ప్రస్తుతం మొదటి సంవత్సరంలోనే కాకుండా రెండో సంవత్సరంలోనూ ఆంగ్లంతో పాటు తెలుగు పాఠ్యాంశం ఉండేలా పాఠ్య ప్రణాళిక మార్చాలి

7 ప్రాచీన హోదా దక్కినందున తెలుగు భాషకు సంబంధించిన పరిశోధనలకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించాలి.

8 మాతృభాషలో పట్టుసాధించిన విద్యార్థి ఏ భాషలో అయినా ప్రావీణ్యం సంపాదించగలడన్న విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలి.

9 ఉద్యోగార్జనలో ఆంగ్లం దోహద పడుతుందని భావించి మాతృభాషను నిర్లక్ష్యం చేయడం వల్లే ఇంజినీరింగ్ విద్యార్థులు రెండు భాషల్లోనూ పట్టు సాధించలేకపోతున్నారనే సర్వే ఫలితాలను ప్రయివేటు విద్యా సంస్థలు, విద్యార్థుల తల్లిదండ్రులు పరిగణలోకి తీసుకోవాలి.

10 రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు జరిపే నియామక పరీక్షలన్నింటినీ తెలుగులోనే నిర్వహించాలి. ఏ మాధ్యమంలో చదివిన అభ్యర్థి అయినా ఉద్యోగ నియామక పరీక్షలను తెలుగులోనే రాయాలనే నిబంధన తప్పనిసరి చేయాలి

భాషను బతికిస్తున్నారు..!

17 ఏళ్లుగా ఉద్యమిస్తూ..

-గుర్రపు సత్యనారాయణ, తెలుగు భాషా పరిరక్షణ వేదిక కన్వీనర్, వరంగల్ ఉమ్మడి జిల్లా.



తెలుగు భాషను పరిరక్షించడమే ప్రధాన ధ్యేయంగా 'తెలుగు భాషా పరిరక్షణ వేదిక' దశాబ్దంన్నర కాలంగా వరంగల్ ఉమ్మడి జిల్లాలో పనిచేస్తోంది. తెలుగు భాషకు ప్రాచీన హోదాను కల్పించారు.. అందుకు సంబంధించిన కార్యాచరణ లేదు.. నిధులను కేటాయించడం లేదు. ఈ విషయమై చర్యలు తీసుకోవాలని మా వేదిక ప్రభుత్వాన్ని కోరుతోంది. ఉన్నత పాఠశాల విద్యవరకు తెలుగులోనే విద్యాబోధన జరగాలని కోరుతూ ఆ మేరకు ప్రచారం చేస్తున్నాం. ప్రతి ఒక్కరూ తెలుగులోనే సంతకం చేయాలని కోరుతున్నాం. అన్ని ప్రవేశ పరీక్షలు తెలుగులోనే నిర్వహించాలని కోరుతున్నాం. తెలుగుభాష పరిరక్షణకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని మా వేదిక కోరుతోంది. ఇలాంటి ప్రధాన విషయాలపై మా వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్‌గా గత 17 సంవత్సరాలుగా నా వంతు కృషి చేస్తున్నాను. ఇందులో భాగంగా 2007లో అప్పటి ఉమ్మడి రాష్ట్రంలోని పలు జిల్లాలో తెలుగు భాషా పరిరక్షణపై చైతన్య కార్యక్రమాలను ఆయా ప్రాంతాలల్లోని తెలుగు ఉపాధ్యాయులు, సాహితీ సంస్థల నిర్వాహకులతో మా వేదిక సభ్యులం కలిసి నిర్వహించాం.

-న్యూస్‌టుడే, మానుకోట

విద్యార్థులకు వ్యాస మంజరి



దేవరుప్పుల మండలం పెద్దమడూరు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బీటుకూరి శేషు కుమార ఇప్పటికి మూడు శతకాలు రచించారు. విద్యార్థులకు వారానికోసారి తెలుగులో వ్యాస రచన. ఉపన్యాస పోటీలను నిర్వహిస్తున్నారు. విజేతలకు తను రచించిన వ్యాస మంజరి పదకోశం లాంటి పుస్తకాలు అందిస్తుంటారు. అన్య భాషలు నేర్చుకోవడంలో తప్పులేదు కానీ తెలుగును నిర్లక్ష్యం చేయకూడదంటారు. తెలుగు భాషలో పదో తరగతి పరీక్షలో పది జీపీయ్యే సాధించిన విద్యార్థికి నగదు బహుమతులు ఇస్తుంటారు. ప్రతి వారం తెలుగు భాషకు సంబంధించి పోటీలు నిర్వహిస్తుంటారు. భావ సారూప్యం గల మిత్రులతో సామాజిక మాధ్యమంలో గ్రూపు(బృందం) ఏర్పాటు చేసుకుని వెయ్యి పద్యాల పాదాలు ఇస్తే మిగతా మూడు పాదాలు పూరించే సాహితీ క్రీడ నిర్వహిస్తున్నారు.

-న్యూస్‌టుడే, దేవరుప్పుల

సోమన కళా పీఠం పేరిట సత్కారం



పాలకుర్తికి చెందిన డాక్టర్ రాపోలు సత్యనారాయణ విద్యావంతుడు. పాలకుర్తి సోమనాథుడి గురించి ఢమరుక లయ పేరిట సామన్యుడు కూడా చదివి అర్థం చేసుకునే విధంగా వంద పద్యాల పుస్తకాన్ని రచించారు. తెలుగు భాషకు సేవచేస్తున్న సాహితీ మూర్తులను రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసుకుని ఏటా సోమనాథ కళా పీఠం ద్వారా సన్మానం చేస్తున్నారు. తెలుగులోనే మాట్లాడడం సహా ఉత్తర ప్రత్యుత్తరాలూ తెలుగులోనే అందించడం ఆయన ప్రత్యేకతం. సాహితీ సమావేశాల్లో కవితా గోష్ఠులలో కవితలు వినిపిస్తారు. అలాగని ఆంధ్రేతర భాషలు రావని కాదు. మానసిక విజ్ఞానంలో డాక్టరేట్ సంపాదించారు. సత్యనారాయణ రచనలు అంతర్జాతీయ సంచికలలో పదుల సంఖ్యలో ప్రచురితమయ్యాయి.

Junior Inter **STUDY PLAN**

Physics

ప్రతిభ

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

To get a glamourous score...

How to avoid Physics-O-Phobia?

Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."

- Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- Concentrate on Universal Formulae like,
  i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = n.C_v.\Delta T$
  iv) $PV = nTR$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$
- For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

Ex: 1) $G = 6.67 \times 10^{-11}\ Nm^2\ Kg^{-2}$

2) $R = \frac{25}{3}\ J\ mol^{-1}\ k^{-1} = 2\ Cal\ mol^{-1}\ k^{-1}$

3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k

4) Stefan's Constant $\sigma = 5.67 \times 10^{-8}\ Wm^{-2}\ K^{-4}$

★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

(1–4: Core chapters in Physics)

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

Some useful tips for competitive exams:

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.



★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

Ex. 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is 10^{-39}, 10^{-13}, 10^{-2}, 10^{0} (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.

★ Plane angle $(\theta) = \frac{\text{arc length}}{\text{radius}}$

★ Solid angle $(\Omega) = \frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

Ex: The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$$\frac{\frac{1}{2} \times 4\Pi r^2}{r^2} = 2\ \Pi \text{ Steradian.}$$

★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)

★ In calculating the errors in series combination of two springs, use the formula


$$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$$

(obtained by differentiation).


(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula S = tv.

★ For an object which is speeding up,



★ For an object which is slowing down



★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.

★ In the formulae such as

$S = Vt + \frac{1}{2}at^2$, 'S' is NOT distance travelled but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.

★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.

★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities V_A & V_B respectively then

1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$$

2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$$

★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration $\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.


★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).
2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).
3) GEM forces are field forces (forces which require no physical contact)

★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.

★ Non-conservative forces are friction, air resistance & viscous drag.

★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.



★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.

★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_S.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.

★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.

Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

Name of the Chapter	VSAQ (2 Marks each)	SAQ (4 Marks each)	LAQ (8 Marks each)
1. Physical World	1	-	-
2. Units and Measurements	1	-	-
3. Motion in a straight line	1 (or)	1	-
4. Motion in a plane	1	1	-
5. Laws of Motion	1	1	-
6. Work Energy & Power	1 (or)	1	1
7. System of particles and Rotational Motion	1	1	-
8. Oscillations	-	-	1
9. Gravitation	1 (or)	1	-
10. Mechanical Properties of Solids	1 (or)	1	-
11. Mechanical properties of Fluids	1 (or)	1	-
12. Thermal properties of Matter	1	1	-
13. Thermodynamics	1 (or)	1	1
14. Kinetic Theory	1	-	-

Note: I.P.E paper contains '3' sections (A, B & C)

☛ Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. $(10 \times 2 = 20$ marks)

☛ Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. $(6 \times 4 = 24$ marks)

☛ Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. $(8 \times 2 = 16$ marks)



Writer:
G.V. Chandra Sekhar
Subject Expert

BANK EXAMS

English

In many competitive examinations especially Bank Examinations these days as you know, English is one of the subjects in which your knowledge is tested. In fact your proficiency in English comes handy and plays a decisive role not only in the written exam but also in the interview and in your job and career later. Therefore it is imperative on your part to have a good working knowledge of English.

ప్రతిభ

English plays a decisive role in..

Generally in these exams questions are set to test a candidate's ***four*** language skills namely *Reading, Writing, Listening and Speaking*. While in the written exam his /her reading and writing skills are put to test, in the interview his/her listening and speaking skills are tested. Acquiring some sound knowledge in these skills needs a prolonged and well planned practice. Again in the *Preliminary* exam, 30 questions in English language are to be answered in 15 - 20 minutes. Candidates need to have *speed* and *accuracy here* and a thorough *practical knowledge* of aspects like grammar and vocabulary immensely helps them. That "How to acquire these four skills and practical knowledge in them" may be a big question before you. In fact this is the problem of most of the candidates who appear for bank and other competitive exams.

★ According to one survey only 10 percent of Indians today can understand what is said and written in English and just two percent of us are really proficient in this language! Among us again there are many great writers than great speakers in English.

★ There are two ways in which you can acquire skills to use English effectively. First of all, pick up the habit of reading English newspapers and magazines daily. This helps you understand grammar, usage and vocabulary, besides improving your levels of general awareness. Listening to people who speak in English and watching English programmes on T V will also help you understand better the nuances in listening and speaking skills. Secondly, learn English grammar and other aspects in an orderly and systematic way. One popular method is first of all to have a thorough knowledge of *Parts of Speech*. This is essential as it makes learning about other things like the use of *Articles, Tenses, Voice and Transformation Sentences easier*.

Parts Of Speech

Parts of Speech are nothing but different kinds of words in English. There are about *one million words* in the language today and all these words, depending on the roles they play in a sentence, can be divided into eight groups. They are *Nouns, Pronouns, Verbs, Adverbs, Adjectives, Prepositions, Conjunctions, and Interjections*. Let us talk about Nouns in a nutshell.

Nouns

What is a Noun? The word Noun is from the Latin word,"Nomen" meaning 'Name'. So a noun is a 'word used for the name of a person, place and a thing'. Here 'Thing' means visible items like gold, silver, and wood, and invisible items like, anger, hunger, love, and wisdom. In the following examples:

1) **Balu** is a great **singer.**

2) **Bengaluru** is a beautiful **city**.

Here Balu, singer, Bengaluru and city are nouns. Since there are many thousands of nouns, experts have divided them into Five groups and they have some striking and distinctive features.

Kinds of Nouns

1) Proper Nouns
2) Common Nouns
3) Collective Nouns
4) Abstract Nouns
5) Material Nouns



Proper Nouns

It is a noun used for the name of a particular person, place, or a thing. In the above examples both Balu and Bengaluru are proper nouns.

Features:

1) They usually begin with a capital letter. For example Modi, Prasad, London, Mumbai.
2) We do not generally use Articles with them (Except in some special cases).

Common Nouns:

It is a noun used in general or commonly. We can use them to anybody without any restrictions. For example in place of Balu, we can say 'Suneetha is a singer or Geethamadhuri is a singer' Therefore they are called Common Nouns.

Features:

1) Most of Them have both singular and plural forms. For example, boy - boys, book - books, teacher - teachers.
2) We as a rule use Articles with them (except in some special cases).

Collective Nouns

It is a noun used for a group of persons and a collection of things. For example in the sentence 'The class is studying grammar', the word "class" stands for a group of students.

Features:

1) Most of them have both singular and plural forms. For example team - teams, army - armies, pack - packs, family - families.
2) We use Articles with them (except in some special cases).

Abstract Nouns

These are nouns used for our ideas, thoughts, feelings and stages in our life. For example Anger, Hunger, Love, and Knowledge, Childhood, Motherhood, English and Physics. are Abstract nouns. As these nouns stand for 'Shapeless' or 'Formless' things, we call them "Abstract Nouns". As the word Motherhood is 'drawn' from the common noun, Mother, and the word Childhood is 'taken' from the common noun Child, they are called "Abstract" Nouns.

Features:

1) Most of them have only one form. (in journalism some use words like 'deaths', 'moneys', 'hungers').
2) We do not usually use Articles with them (except in some special cases when talking about a particular situation like 'The health of the CM is improving').

Send your feedback to
pratibhadesk@eenadu.net

Material Nouns

Nouns used for the names of materials are Material Nouns. Gold, Silver, Iron, Copper, and Sugar. Since these materials have a shape and form, we can call them "Concrete Nouns".

Features:

1) Most of them have only one form.
2) We do not use Articles with them (except in some special cases like in comparisons - 'The Iron of India is superior to the Iron of Japan')

★ **Note:** For some grammarians, Nouns are of just two kinds - Concrete Nouns and Abstract Nouns. They put Proper Nouns, Common Nouns, Collective Nouns, and Material Nouns under the 'Concrete Nouns' category.

In many Competitive exams questions on Nouns often appear. Here are a few examples:

1. Mohan (1)/ always gives me (2)/ some good (3)/ advices (4)/. No error (5).
(Answer 4 as Advice has no plural form)

2. This (1)/ chair (2)/ is made (3)/ of the Iron (4)/ No error (5).
(Answer 4 as no Article is used before a material noun when used in a general sense).

3. My son (1)/ has learnt (2)/ alphabets (3)/ very easily (4)/ No error (5).
(Answer 3 as 'alphabet' is used in singular to mean 'English letters')

Countable Nouns

Nouns which have both singular and plural forms are Countable Nouns. Most of our Common Nouns and Collective Nouns are Countable Nouns.

Uncountable Nouns

Nouns which cannot be counted as 1, 2, 3, are Uncountable Nouns. Most of our Abstract Nouns, and Material Nouns come under this group.

Some Special Points

1) Some nouns are always plural: Trousers, shorts, ashes, tidings, riches, alms, proceeds, spectacles, scales, annals, stairs, customs, and wages. They usually take a plural verb except words like 'wages'- "The wages of sin is death" (The Bible). It also takes a plural verb some times like in the sentence,'Their wages are paid in full'.
2) Some Nouns are always Singular: information, luggage, money, fun, health, luck, staff, poetry, paper, stationery, harm, rubbish, pollution, leisure, conduct.
3) Some Nouns are Plural in form but Singular in meaning: innings, civics, linguistics, news, gallows. and subjects like physics, economics, mathematics.
4) Some Nouns are Singular in form but Plural in meaning: police, infantry, alphabet, cattle, poultry, peasantry, clergy.
5) Some Nouns have only one form but we can use them both as Singular and Plural: head quarters, deer, sheep, means, species, yolk.

A thorough knowledge of nouns helps you a lot in many ways and especially it helps you understand other Parts of Speech easily. And using just nouns, you can write powerful, and excellent sentences. Here are some such sentences:

✪ "I have nothing to offer but blood, toil, tears, and sweat"
- Winston Churchill

✪ "Friends, Romans, countrymen, lend me your ears; I come to bury Caesar, not to praise him"
- Shakespeare

✪ "The only thing we have to fear is fear itself"
- Shakespeare

✪ "Surely goodness and mercy shall follow me all the days of my life"
- The Bible

✪ "When beggars die there are no comets seen; The heavens themselves blaze forth the death of princes"
- Shakespeare



Writer:
M.Somasekhar Prasad
Senior Faculty
RACE Institute

ఉద్యోగాలు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

★ ఖాళీలు: 66

★ టెక్నికల్ సూపరింటెండెంట్ - 3. అర్హత: హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వర్క్ షాప్ సూపరింటెండెంట్ - 1. అర్హత: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

★ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) - 1. అర్హత: టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం అవసరం.

★ వయసు: 30 సంవత్సరాలకు మించకూడదు.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

★ చివరి తేది: ***24 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.sscsr.gov.in**

హాయ్ బుజ్జీ!!

అక్క బాటలో నడిచేద్దామా!



సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయక్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... అమధ్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!

ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం

ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది అటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్‌లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.



మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం... కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు	2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం	2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం	2016- ఒలింపిక్స్‌లో రజతం	2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం

జీవితానికి కొలమానం డబ్బు కాదు సంతృప్తి, సంతోషం
– భర్తృహరి

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Exact = సరైనది
- సుతుడు = కొడుకు

నవ్వుల జల్లులు!

కిట్టు: నాకు చాలా భయంగా ఉందిరా...
బిట్టు: ఎందుకు?
కిట్టు: మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశాన్రా...
బిట్టు: ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.
కిట్టు: అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!

టీచర్: రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?
రఘు: మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!

- బి. రామారావు, నిజామాబాద్

ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet క
2. Dream క
3. Elephant క
4. Eye క
5. Frog క
6. Stick క
7. Story క
8. Pen క


- కె.గోపాల పిళ్లై, సంతపేట

చిలిపి ప్రశ్న

విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?

– గుడ్ల అన్నాజీరావు, పొందూరు

ఎవరు భిన్నం?



పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

O	X	B	E	N	O	H	P	O	X	A	S
T	R	I	A	N	G	L	E	M	A	X	A
T	E	P	M	U	R	T	A	C	Y	F	C
K	C	J	Q	K	F	R	C	L	A	L	L
Z	O	L	H	I	I	O	O	C	O	U	A
Y	R	U	O	M	R	P	I	J	L	T	R
P	D	G	B	D	H	N	N	T	L	E	I
I	E	A	I	O	O	A	I	U	E	M	N
A	R	O	N	M	B	P	R	B	C	U	E
N	N	E	R	Z	Y	C	R	A	S	R	T
O	S	A	O	R	G	A	N	A	D	D	F
T	H	R	A	T	I	U	G	O	H	I	K

ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE


జవాబులు: ఒకే ఒకటి: 1. కవి 2. కల 3. కరి 4. కన్ను 5. కప్ప 6. కర్ర 7. కథ 8. కలం
చిలిపిప్రశ్న: నోటితోనే! ఎవరుభిన్నం : a

డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?



ప్రశ్న: డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?
- షేక్ బికారి, హైదరాబాద్

జవాబు: డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.



జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్థలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరోటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్

తాఖీదులిచ్చినా మారని తీరు



డోర్నకల్‌లో ప్రజావాణికి హాజరు అరకొరే

❑ కొనసాగిన అధికారుల గైర్హాజరు
❑ ఎవరికీ పట్టని 'ప్రజావాణి'

డోర్నకల్, న్యూస్‌టుడే: ప్రతి సోమవారం జిల్లా కేంద్రం సహా అన్ని మండలాల్లో తలపెట్టిన 'ప్రజావాణి' అధికారుల బాధ్యతారాహిత్యం ఫలితంగా నీరుగారిపోతోంది. ఇప్పటిదాక అసలు ప్రజావాణి వైపు తొంగి చూడని అధికారులున్నారంటే వారి చిత్తశుద్ధి ఏపాటిదనేది కళ్లకు కడుతోంది గత నెల 24న డోర్నకల్‌లో ఏర్పాటైన ప్రజావాణికి హాజరుకాని 23 మంది అధికారులకు సాక్షాత్తు జిల్లా పాలనాధికారి డాక్టర్ ప్రీతిమీన తాఖీదులిచ్చిన తర్వాత సోమవారం జరిగిన ప్రజావాణికి అధికారులు అందరూ హాజరవుతారని ప్రతి ఒక్కరూ భావించారు. తీరా చూస్తే ముఖ్య శాఖల అధికారుల గైర్హాజరు యధావిధిగా కొనసాగింది. ఎవరికి వారు తమకు ప్రజావాణి పట్టనట్లుగానే వ్యవహరించడం ఆశ్చర్యం కలిగించింది. ఎప్పటిలాగానే అధికార యంత్రాంగం ప్రజావాణికి డుమ్మా కొట్టడం వెనకాల దాగిన ఆంతర్యమేమిటనే అంతర్మథనం మొదలైంది. జిల్లా పాలనాధికారి ఆదేశాలనే బేఖాతరు చేస్తున్న అధికారులు ఇక ప్రభుత్వ కార్యాలయాల్లో తమ పనులేం చేస్తారని సామాన్య జనులు లోలోన మధన పడుతున్నారు. ఇంతటి బాధ్యతారాహిత్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రజావాణి ఉన్నప్పుడు ఇతర సమావేశాలేవీ పెట్టుకోవద్దనే ఆదేశాలున్నా వీటిని కింది స్థాయి ప్రభుత్వ యంత్రాంగం తుంగలో తొక్కిపెట్టడం ఏమిటనే ప్రశ్నకు సమాధానం దొరకట్లేదు. డోర్నకల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి తహసీల్దార్ కె.వెంకటేశ్వర్లు, మండల పరిషత్తు అభివృద్ధి అధికారి బీవీ చలపతి, మాతా శిశు సంక్షేమం విభాగం సూపర్‌వైజర్లు టి.రేఖాబాయి, కె.నీరజారాణి, అరుణ, పీఆర్ జేటీవో రాము, సాక్షర భారత్ మండల సమన్వయకర్త పి.సరిత, నీటి పారుదల ఏఈ జమీల్, డీఆర్‌డీఏ ఏపీఎం ఎం.శంకర్, అటవీ శాఖ బీట్ అధికారి జి.కుమారస్వామి, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ బి.అరుణ, ఉపాధి హామీ పథకం ఏపీవో దాచేపల్లి మాధవి మాత్రమే హాజరయ్యారు. మిగతా వారంతా గైర్హాజరయ్యారు. కొందరు కింది స్థాయి సిబ్బందిని పంపి చేతులు దులుపుకున్నారు.

వరంగల్‌లో సెప్టెంబరు 10న రజక వధూవరుల వివాహ పరిచయ వేదిక

రజక కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వరంగల్‌లో సెప్టెంబర్ 10న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక : హోటల్ వైష్ణవి గ్రాండ్, ఫాతిమా కాంప్లెక్స్, ఫాతిమానగర్, కాజీపేట, వరంగల్.

ప్రత్యేకతలివీ.....

వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును.

పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-.

రిజిస్ట్రేషన్ కోసం వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి.ప్రూఫ్ (ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి.

ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 31-08-2017.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, ఇంటి నెం. 1-8-205, బాలసముద్రం స్విమ్మింగ్ పూల్ దగ్గర, హన్మకొండ, వరంగల్. ఫోన్స్ : 8008550132, కరీంనగర్ : 8008551132, నిజామాబాద్ : 8008551131, ఖమ్మం : 8008550131, మహబూబ్‌నగర్ : 8008551130, సూర్యాపేట్ : 9177147543, హైదరాబాద్ : 9100058123..

వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్‌ఫోటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజిలు కూడా లభ్యమవుతాయి.

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupelli-pandiri.net

తెదేపా విజయోత్సవ సంబురాలు



బాణసంచా కాలుస్తున్న తెదేపా నాయకులు

మహబూబాబాద్, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా విజయం సాధించడంపై సోమవారం స్థానిక నెహ్రూచౌరస్తాలో ఆ పార్టీ నాయకులు బాణసంచా కాల్చి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తెదేపా జిల్లా కన్వీనర్ చుక్కల ఉదయచందర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో చంద్రబాబు చేస్తున్న అభివృద్ధికి ఆ ప్రాంత ప్రజలు తెదేపా విజయానికి సహకరించారు. ప్రతిపక్ష పార్టీలు అనేక అవాస్తవ ప్రచారాలు చేయడంతో అధికంగా నగదు ఖర్చు చేసినా ఓటర్లు తెదేపాకే పట్టం కట్టారన్నారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు భూపతి మల్లయ్య, కేసముద్రం, గూడూరు, నెల్లికుదురు, మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు గంటా సంజీవరెడ్డి, వేం శ్రీనివాసరెడ్డి, భోజ్యానాయక్, మార్నేని రఘు, జిల్లా ఎస్టీ విభాగం అధ్యక్షులు కిషన్‌నాయక్, ఎండీ ఇమామ్, సుబ్బారావు, కట్ల వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పదో పీఆర్‌సీ ప్రకారం వేతనాలు చెల్లించాలి



ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న అవారి శ్రీనివాస్

మహబూబాబాద్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని కస్తూర్బా విద్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు పదో పీఆర్‌సీ ప్రకారం వేతనాలను పెంచాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ అవారి శ్రీనివాస్ కోరారు. కస్తూర్బా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం అమరవీరుల స్తూపం వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అనంతరం డీఆర్వోకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కేజీవీబీ పాఠశాల ఉపాధ్యాయినులు, ప్రత్యేక అధికారులు, యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

రూ.8 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

☛ కోణార్క్ రైల్లో 82 కిలోలు తరలిస్తున్న ముంబాయి వాసులు
☛ నలుగురి అరెస్టు, రిమాండ్‌కు తరలింపు



గంజాయిని రవాణా చేస్తున్నవారితో పాటు గంజాయిని చూపుతున్న జీఆర్పీ సీఐలు వెంకటరత్నం, వెంకటేశ్ తదితరులు

రైల్వేస్టేషన్ (శివనగర్), న్యూస్‌టుడే: రైళ్లలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని వరంగల్ జీఆర్పీ అధికారులు స్వాధీనం చేసుకొని రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. గంజాయి విలువ రూ.8 లక్షలు ఉంటుందని జీఆర్పీ అధికారులు చెప్పారు. స్టేషన్‌లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రవాణా చేస్తున్న నిందితుల వివరాలను వెల్లడించారు. జీఆర్పీ సీఐ జూపల్లి వెంకటరత్నం కథనం ప్రకారం.. భువనేశ్వర్-ముంబాయి కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైల్లో వరంగల్ జీఆర్పీ ఎస్సై శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ దిడ్డి రాజేందర్, కానిస్టేబుళ్లు సదానందం, చంద్రశేఖర్, రియాజుద్దీన్, కాజీపేట జీఆర్పీ సిబ్బంది విజయ్‌కుమార్, ఎ.శ్రీనివాస్‌లతో కూడిన ప్రత్యేక బృందం తనిఖీలు చేస్తోంది. విజయవాడ నుంచి ఈ బృందం తనిఖీలు చేస్తుండగా రైలు వరంగల్‌కు దగ్గరలో ఉండగా జనరల్ కోచ్‌లో గంజాయి సంచులు లభించాయి. వాటిని రవాణాచేస్తున్న ముంబాయికి చెందిన రాణి రాజు నాయుడు (60), రవి మరియప్పన్ దేవర (32), అర్తిరవి దేవర (28), ప్రతిభారాజు నాయుడు (22)లను అరెస్టుచేసి గంజాయితో పాటు వారిని స్టేషన్‌కు తరలించారు. వారి వద్ద లభించిన 8 సంచుల్లో మొత్తం 82 కిలోల సరకు ఉందన్నారు. విశాఖపట్నం, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు ముంబాయిలో విక్రయిస్తున్నట్లు నిందితులు అంగీకరించారని జీఆర్పీ అధికారులు తెలిపారు. మార్కెట్‌లో ఈ గంజాయి విలువ రూ.8 లక్షల వరకు ఉంటుందన్నారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించామన్నారు. సమావేశంలో జీఆర్పీ కాజీపేట సీఐ కె.వెంకటేశ్, ఎస్సై దయాకర్, వరంగల్ జీఆర్పీ ఎస్సైలు ఎస్.శ్రీనివాస్, పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన**, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు:** ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది** (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి'**: ఘుమఘుమలు **'రాజ్‌మా బటర్ కర్రీ'** మీచేతివంట **'వాల్‌నట్ బ్రౌనీ'**, **'తందూరీ ఆలూ'**, జస్ట్ ఏ మినిట్ **'బేబీకార్న్ మంచూరియా'** తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: **స్టార్ మహిళ:** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జబర్దస్త్** (రిపీట్), 05-30: **జబర్దస్త్ జల్సా టైం** (రిపీట్), 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **సైసై సయ్యారే:** దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: **'ఫన్' డే** (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా.10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, సా.4:00, రా.09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ.9:30, మ.2:00, రా.7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ.10:00, మ.2:30, రా.9:30)
★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు** – పాల కాయలు & మంగై అగ్రి, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – పాల రొట్టె, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ)** – స్పైసీ మింట్ పాప్‌కార్న్, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - ఆకాకరకాయ పులుసు, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజుంబు, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - బెండకాయ సలాడ్, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్)** – బర్మెస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగై, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - ఫూల్ మఖనీ కర్రీ, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్** – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, **మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్** – కొబ్బరి పులావ్, **మ.2.30: చోటా షెఫ్** – టెంకాయ పొంగణాలు, **మ.3.30: ఆహారవీధిలో** – ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.5.15: స్నాక్స్** - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా,** 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**,10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఆయనో క్రీడాకారుల కర్మాగారం



పాఠశాల విద్యార్థులు సాధించిన పతకాలు, జ్ఞాపికలతో వ్యాయామ ఉపాధ్యాయుడు

మూడేళ్లలో 58 మందిని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఘనత

నేడు జాతీయ క్రీడాదినోత్సవం

న్యూస్‌టుడే, మరిపెడ

నేడు జాతీయ క్రీడా దినోత్సవం. క్రీడాకారులకు, శిక్షకులకు వేడుక రోజు. ప్రఖ్యాత హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం ఈ రోజున ఉత్తమ క్రీడాకారులను, శిక్షకులను ప్రోత్సహిస్తూ వస్తోంది. ఉన్న సదుపాయాలను అందిపుచ్చుకొని తమ శిష్యులను జాతీయ స్థాయి క్రీడాకారులుగా తయారుచేయటమంటే ఆ శిక్షకుడికి అంతకు మించిన తృప్తి ఉండదు. అదే ఏకంగా 58 మందిని జాతీయ స్థాయిలో పతకాలను పట్టుకొచ్చేలా తీర్చిదిద్దటమంటే ఆ గురువు పనితీరును ఎంత కీర్తించినా సరిపోదు. నిరంతర శ్రమ, వృత్తిపై మమకారం, ఆత్మవిశ్వాసమే ఆలంబనగా మట్టిలో మాణిక్యాలను సృష్టిస్తున్న అటువంటి ఓ వ్యాయామ ఉపాధ్యాయుడిపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న స్ఫూర్తిదాయక కథనం.



మరిపెడ సాంఘిక సంక్షేమ గురుకులంలో ఒకరు కాదు ఇద్దరు కాదు ఆడే ప్రతి క్రీడాకారుడు ఆణిముత్యమే. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం వారు సాధిస్తున్న పతకాలు. సామాన్య విద్యార్థులుగా పాఠశాలలో అడుగుపెట్టి అందులోంచి బయటకు వచ్చే లోపు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడాకారులుగా వీరు ప్రదర్శిస్తున్న ప్రతిభా పాటవాలకు ఒకే ఒక్కరు కారణమని చెప్పవచ్చు. ఆయనే వ్యాయామ ఉపాధ్యాయుడు రవి. ఏ విద్యార్థిని కదిలించినా తమ ఎదుగుదలకు ఆయనే కారణమంటారు. తమ మనసులోని భావాలకు అనుగుణంగా శారీరక శక్తి లేకున్నా మానసికంగా ఉత్తేజపరచి అనువైన శిక్షణ ఇచ్చి తమను తీర్చిదిద్దుతున్నారని వారు చెపుతుంటారు. గడిచిన మూడు సంవత్సరాలలో పాఠశాల నుంచి 58 మంది జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఖోఖో, బాస్కెట్ బాల్, కబడ్డీ, టెన్నికాయిట్, సపక్‌తక్రా, పుట్‌బాల్ వంటి క్రీడల్లో జాతీయ స్థాయిలో పాఠశాల నుంచి పాల్గొని ఎన్నో పతకాలు సాధించారు. మహారాష్ట్ర ఉస్మానాబాద్‌లో గడిచిన ఏడాది నిర్వహించిన జాతీయ స్థాయి ఫెడరేషన్ కప్ ఖోఖో పోటీల్లో కాంస్య పతకం సాధించానంటే రవి సారు ఇచ్చిన ప్రోత్సాహమే కారణమంటారు సీనియర్ ఇంటర్ విద్యార్థి మిడతపలి శ్రీకాంత్. ఇప్పటి వరకు పదిసార్లు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని ప్రతిసారి పతకం సాధించగలిగానంటే ఆయనే కారణమంటారు. ఐదో తరగతిలో గురుకులంలో చేరిన తాను తొమ్మిదిసార్లు జాతీయ పోటీలకు వెళ్లగలిగానంటే రవి సారే కారణమంటారు మరో ఇంటర్ విద్యార్థి మహ్మద్ మజీద్ పాషా. జాతీయ స్థాయిలో రెండు వెండి పతకాలు సాధించానంటున్నాడు. 'క్రీడలంటే తెలియని పరిస్థితిలో బాస్కెట్‌బాల్‌లో రవి సార్ ఓనమాలు నేర్పించి.. నైపుణ్యం పెంచి.. నన్ను జాతీయస్థాయి క్రీడాకారుడిగా తీర్చిదిద్దారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడడమే లక్ష్యంగా నిత్యసాధన చేస్తున్నానంటున్నాడు ములుగు మండలం నారాయణపురానికి చెందిన అంబాల వంశీ. 'చపక్ తక్రా వంటి మనకు తెలియని కొత్త క్రీడపై పాఠశాలలో శిక్షణ ఇచ్చారు. కాళ్లతో మాత్రమే ఆడాలంటే తొలుత కంగారు వేసేది. శ్రమించి పట్టుదలతో దిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలో పాల్గొని వెండి పతకం సాధించానంటే మా గురువు పుణ్యమేనంటున్నాడు' తొమ్మిదో తరగతి చదువుతున్న జంపయ్య. 'జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలలో పాల్గొనేందుకు పంజాబ్ వెళ్లా.. అక్కడి క్రీడాకారుల శారీర ధారుఢ్యం చూసి తొలుత భయం వేసింది. ఉపాయముంటే విజయం మనదేనన్న రవిసార్ మాటలను గుర్తుకు తెచ్చుకొని నైపుణ్యం ప్రదర్శించి కాంస్య పతకం సాధించానంటున్నాడు' ఇంటర్ చదువుతున్న బానోత్ రాంలాల్. ఇలా ఏ ఒక్కరిని కదిలించినా రవి శిక్షణే తమను ఈ స్థాయికి చేర్చిందని ఎంతో ఆనందంతో చెపుతుంటారు. ఫలితంగానే ఆయన పాఠశాలలో తొలి ఉత్తమ ఉపాధ్యాయుడిగా కూడా ఎంపికయ్యారు.



గురుతర బాధ్యత : రవి, వ్యాయామ ఉపాధ్యాయుడు

నాది మహబూబాబాద్ పట్టణం. బాస్కెట్‌బాల్‌లో ప్రావీణ్యం సాధించి వ్యాయామ ఉపాధ్యాయుడిగా వృత్తిలో చేరా. 1994లో గురుకులంలో చేరిన తాను 2004 నుంచి 2008 వరకు మరిపెడలో, 2008 నుంచి 2011 వరకు పాల్వంచలో పని చేశా. మళ్లీ 2011 నుంచి మరిపెడలో పనిచేస్తున్నా. వృత్తిపై మమకారం, శిక్షకుడిగా గురుతర బాధ్యతతో పనిచేస్తున్నా. విద్యార్థుల ఇష్టాయిష్టాలకు అనుగుణంగా ఆడించి జాతీయ స్థాయికి వారిని తీసుకెళుతున్నాను. జాతీయ స్థాయిలో మా క్రీడాకారుల మార్కు ఉండాలనేది నా కోరిక. ఆ కోరిక తీరుతోంది.

రహదారి కష్టాలు తీర్చండి..!

ఎనుమాముల మార్కెట్‌లో కార్మికుల ఆందోళన

నిలిచిపోయిన తూకాలు

వరంగల్ మార్కెట్, న్యూస్‌టుడే: ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ నుంచి లేబర్‌కాలనీలోకి వెళ్లే వందడుగుల రహదారితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే రోడ్డును అభివృద్ధి చేయాలని మార్కెట్లో పనిచేస్తున్న గుమస్తాలు, ఎడ్ల బండ్ల కార్మికులు, మోత, కోత, హమాలీ కార్మికులు ఐక్యంగా ఉద్యమించారు. రోడ్డుపై నిరసన గళం విప్పారు. మార్కెట్ ప్రధాన కార్యాలయం ఎదుట కార్మికవర్గాలు కలిసికట్టుగా నిరసన ప్రదర్శన నిర్వహించాయి. ప్రతి రోజు ఉదయం 8.30 గంటలకు మార్కెట్లో క్రయవిక్రయాలు ప్రారంభమై తూకాలు మొదలవ్వాల్సి ఉండగా కార్మికుల ఆందోళనతో సోమవారం తూకాలు నిలిచిపోయాయి. ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వీరి నిరసన కొనసాగింది. మార్కెట్ ఛైర్మన్ ధర్మరాజు ఆందోళనకారులను తన కార్యాలయానికి పిలిపించి మార్కెట్ కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌తో కలిసి సమస్యపై చర్చించారు. గతంలో మార్కెట్ నిధులతోనే ఆ రహదారిని నిర్మించామని, ప్రస్తుతం అలాంటి అవకాశమే లేదని కార్మిక నేతలకు ఛైర్మన్ వివరించారు. మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావును కలిసి సమస్యను వివరించి నిధులు మంజూరుచేయాలని కోరుతామని హామీ ఇచ్చారు. మంత్రి స్పందించి సమయం కేటాయిస్తే కార్మిక ప్రతినిధులను తీసుకుని మంగళవారం హైదరాబాద్ వెళదామని, సమస్యని పరిష్కరించుకుందామని చెప్పారు. దీంతో కార్మిక వర్గాలు ఆందోళనను విరమించారు. అనంతరం యథావిధిగా మార్కెట్లో పత్తి, ధాన్యం తదితర వ్యవసాయోత్పత్తుల క్రయవిక్రయాలు, తూకాలు ప్రారంభమయ్యాయి. నిరసన కార్యక్రమంలో గుమస్తాల సంఘం నుంచి ఇనుముల మల్లేశం, పుప్పాల రాజేందర్, హమాలీల సంఘం నుంచి గొంగళ్ల అయిలయ్య, వొలిశెట్టి అయిలయ్య, బండ్ల గుత్తేదారులు నర్సయ్య, బోసు, జన్ను రవి, పల్లం రవి, మోత, కోత కార్మిక సంఘం నుంచి పోలెపాక సీతయ్య, తరుణ్, యాకుబ్, సుధాకర్, చింతరాజు తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల ఆందోళనతో మూలకు చేరిన కాంటాలు



మార్కెట్లో ఆందోళన చేస్తున్న కార్మికులు

శిశువును వదిలి వెళ్లారు..

ఎంజీఎం ఆసుపత్రి, న్యూస్‌టుడే: ఎంజీఎం ఆసుపత్రిలోని నవజాత శిశు చికిత్స కేంద్రంలో వారం రోజుల వయసున్న ఆడ శిశువును వదిలివెళ్లిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈనెల 23న నవజాత శిశు చికిత్స కేంద్రంలో అనారోగ్యంతో ఉన్న ఆడశిశువును చేర్పించిన కొందరు మళ్లీ రాలేదు. రోజులు గడుస్తున్నా ఎవరూ రాకపోవడంతో సోమవారం పొద్దుపోయాక వార్డు సిబ్బంది ఆసుపత్రి అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు మట్టెవాడ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆస్పత్రిలో చేరే సమయంలో నమోదు చేయించిన రికార్డుల ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంథిని గ్రామానికి చెందిన మల్లక్క మహదేవపూర్‌లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 23న ప్రసవించింది. శిశువు బరువు తక్కువగా ఉండటం, ఇతరత్రా అనారోగ్య కారణాలతో అదే రోజు వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రి నవజాత శిశు చికిత్స కేంద్రానికి బిడ్డను తరలించారు. శిశువును చేర్పించిన తర్వాత సంబంధీకులు ఎవరూ ఆసుపత్రిలో కనిపించలేదు. అత్యవసర పరిస్థితిలో వారం రోజులుగా ఆసుపత్రి సిబ్బందే బాలికకు వైద్య సేవలందిస్తున్నారు. ప్రస్తుతం శిశువు కోలుకుంటోందని వైద్యులు చెప్పారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

కార్పొరేషన్, న్యూస్‌టుడే: వరంగల్ మహా నగరపాలక సంస్థ పరిధిలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన అభ్యర్థులకు 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వ్యక్తిగత రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కార్యదర్శి బ్రహ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని 58 డివిజన్లలోని ఎస్సీ వర్గానికి చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు ఈనెల 31వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికలను డివిజన్లలో నిర్వహించే బహిరంగ సభల ద్వారా చేపడతామని ప్రకటించారు. సెప్టెంబరు 5 నుంచి 9 వరకు డివిజన్ల వారీగా సభలు జరుగుతాయని వెల్లడించారు.

